జూన్ 2006  Rs. 13 /-

చందమామ

సర్వ లక్షణములు కలిగిన కంచి పట్టు



సర్వ లక్షణ పట్టు

బలం	:	5 పట్టు దారాల నేత
దీర్ఘకాల మన్నిక	:	అదనపు భారం పట్టు
స్వచ్ఛత	:	అసలైన వెండి జరీ
మెత్తనిది & మృదువైనది	:	సన్నని పోగులు మరియు ఫిలేచర్ నేత
విశిష్టత	:	అధీకృత కాంచీపురం నేత

మీకు పరిపూర్ణంగా తగిన లక్షణ పట్టు



POTHYS

Aalayam of Silks

Usman Road, Panagal Park, T. Nagar, Chennai - 17. Ph: 2431 0901

Sreshta



చందమామ సంపుటి: 59 జూన్ 2006 సంచిక:6



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిలు ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ.150.00
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపించండి.

For booking space in this magazine please contact.
CHENNAI Shivaji : Ph : 044-22313637 / 22347399
Fax: 044-22312447, Mobile : 9841277347
email : advertisements @chandamama.org
DELHI : OBEROI MEDIA SERVICES, Telefax (011) 22424184
Mobile : 98100-72961, email : oberoi@chandamama.org



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

ఆత్మవిశ్వాసం-సానుకూలవైఖరి

సెలమ్రూ దాదామిఖ్రు గిశాల్రు. ఎలాంటి బాదరబందీ లేకుండా అరు వారాల్రు ఇట్టే గడిచి పొయ్రూ ల్రు. ఎప్పిడ్రూ ఇలాగే ఉంటే ఎంత బామ్రూ్ణ అని కొందరికి అనిపించి ఉండవచ్చు. అలాంటి పిగటికలల ను ంచి బయ టపిడి, కార్యరంగంలోకి దిగవలసీన సివు యు ం వచ్చేసింది.

చదు మాచక్కని జీవితానికి షిూాది. ఏ రంగంలో విజయు ం సాధించాలన్నా విద్య వినా సాధ్యం కాదు. అలాంటి విద్యాసివు పార్జనకు నూ తనోత్తేజంతో అధు గ్ర వు ంధు కు వేయు వలసీన తరుణం ఇది. క్రమం తప్పకుండా విద్యాలయాలకు వెళ్ళడం, పాఠాలు వినడం పాఠ్యగ్రంథాలు చదవడం, హోవు వర్క్ చేయు డం, పిరీ^లు రాయు డం, విజయూ లతో నూ తన శిఖరాల్రు అందు కోవడం–ఇలా ఈ విద్యాసింవత్సరంలో విద్యార్థులు చేయు వలసీన క షీ, సాధించవలసీన విజయూ లు ఎన్నో ఉన్నాల్రు. అందు కు కావల సీందల్లా పట్టుదల, ప్రయత్నం. వాటికి ఆధారం సానుకూల వైఖరితో కూడుకున్న ఆత్మవిశ్వాసిం. నిరు టికన్నా ఎక్కువ నేర్చుకోవాలి; ప్రితిభకు వె ర గు లు దిద్దు కుని వు నకూ, మన కుటుంబానికీ, సమాజానికీ, దేశానికీ ఉపయోగపడాలి అన్న ఉత్సాహం.

ఇందు కు స్వావి రావు తీర్థ (1870–1906) ప్రిబోధించిన విధంగా పిూ ర్వ్యడి లాంటి వైఖరిని ప్రితి ఒక్కర్రూ అలవరచు కోవాలి: నిర్భయు ం, అలు పై సోలు పై ఎరు గని క్రమబద్ధమైన కార్యాచరణ, నిర్మలమైన ప్రేమతో వెలుతురునూ, శక్తినీ పంచడం, వైభవో పేతమైన భగవదంశగా దివ్యతేజస్సుతో వెలుగొందడం, అన్నింటికీ వి ంచి స్వార్థపింకం అంటని వ్యక్తిత్వం కలిగి ఉండడం....

నూ తన విద్యాసింవత్సరంలో ప్రితి విద్యార్థీ గు ర్తుంచు కోవలసీన అద్భుత సిందేశం కదా ఇది!

సంపాదకుడు : **విశ్వం**



పాఠకుల లేఖలు

గత నలభైఅయిదు సంవత్సరాలుగా అందాల 'చందమామ' పాఠకుడిని. గత ముప్పై అయిదు సంవత్సరాలుగా 'చందమామ'లు జాగ్రత్త చేస్తున్న సేకరకర్తను. గత ఇరవై సంవత్సరాలుగా 'చందమామ'కు కథలు వ్రాస్తున్న రచయితను. చిన్నప్పటి నుంచీ అభిమానించే నా 'చందమామ'కు కథలు కూడా వ్రాసే భాగ్యం కలిగిన అదృష్టశాలిని. అప్పుడప్పుడూ పాత చందమామలు తిరగేస్తుంటే కలిగే ఆనందం, ఆ అనుభూతి స్వయంగా అనుభవించాల్సిందేగానీ వర్ణించడానికి మాటలు చాలవు. పరోపకారి పాపన్న కథలు, గుండుభీమన్న కథలు, అరేబియన్ నైట్స్ కథలు నిత్యనూతనాలు. కొత్త పాఠకుల కోసం మరోసారి ప్రచురించండి. 'చందమామ'కు అరవై సంవత్సరాలు నిండుతున్న సందర్భంలో అభినందనలు. మరో వంద సంవత్సరాలు 'చందమామ' తన ప్రయాణం సాగించాలని కోరుకుంటూ. – కోనే నాగవెంకట ఆంజనేయులు, వైజాగ్ – 530 031.

రాను రాను చందమామ చిక్కి శల్యమైపోతున్నది. కథల పత్రిక కాస్తా ఆసక్తి కలిగించని శీర్షికలతో నిండిపోతూ ఉంది. – డి. ఎస్. శంకర్, వక్కలంక

చందమామలో ప్రస్తుతం మీరు ప్రచురిస్తున్న సీరియల్ 'రాకాసీలోయ' చాలా బాగున్నది. దీని తరవాత మీరు 1968లో ప్రచురించిన 'శిథిలాలయం' సీరియల్ ప్రచురించ కోరుతున్నాను. – ఎ.టి. సుబ్రహ్మణ్యం, బెంగుళూరు – 560 054

ఈ నెల (ఏప్రీల్) చందమామలో సమయస్ఫూర్తిని తెలియజేసిన కథ 'ఫలించిన ఉపాయం' చాలా బాగుంది. 'రాకాసీలోయ' సీరియల్ చదువుతూ ఉంటే ఆ కథలోని పాత్రలతో పాటు పాఠకుడినైన నేను కూడా గుహలలో తిరుగుతున్న మానసిక అనుభూతి కలుగుతోంది. 'వ్యాపారం-వ్యాపారి' కథ ద్వారా వ్యాపారంలో వ్యాపారి కూడా పాల్గొనాలన్న చక్కని సత్యాన్ని తెలియజేశారు. 'కోడలి యుక్తి' కథలో కోడలిపాత్ర చాలా యుక్తిగా ప్రవర్తించింది. పిల్లల నుంచి పెద్దల వరకు చందమామను చదువుతున్నాం. ఇందులో పెద్దవాళ్ళకు సంబంధించిన విషయాలు కూడా ఉన్నాయి. అందుకే చందమామ క్విజ్‌లో పాల్గొనేందుకు వయస్సు నిబంధన వద్దని నా మనవి.

– గొట్టాపు దుర్గారావు, ఏలూరు – 534 005



గో రంతలు కొ ండంతలు

ఘనపిుతంలో, భూ వు య్య అనే వడ్డీ వ్యాపారికి కర్కోటకుడనీ, దయూ దా ిణ్యాలు లేని వాడనీ ుర్ ంది. ఫ్రూ షియ్య అనే ధనవంతు డాయు న గు రించి, "భూ వు య్యను చూ సీ ఎలామాడకూడదో నేర్చుకోవాలి. అందు కే నేను వడ్డీ లేకుండా అప్పిలిస్తున్నాను , గు ప్తి దానాలు చేస్తున్నాను ," అనేవాడు .

తనకు వసూ లు కావలసీన కొన్ని ల ల వరహాలలో, ఒక్క ల వరహాలు వసూ లైతే, ఆ ఊరి గు డికీ, బడికీ ఐదేసీవేల వరహాలు విరాళంగా ఇస్తానని ఫ్రూ షియ్య ఊరివాళ్ళకు వూ టిచ్చాడు . ఫ్రూ షియ్య తన వు ందు చేయ్యి చాచినవారికి కుంటిసాకులు చెబు తాడనీ, ఆయు న అప్పిగా కానీ, దానంగా కానీ ఎవరికీ డబ్బిచ్చిన దాఖలాలు లేవనీ కొందరంటార్ు .

ఫ్రూ షియ్య గోరంతలు , కొండుంతలు చేసీ గొప్పిలు చెప్పుకుంటాడని, ఆయన గురించి చాలా వుంది చెప్పుకుని చాటుగా నవ్వుకుంటార్ు . స్రూ రన్న అనే పేదరైతు వూ త్రం, ఆయు న నిజంగానే పిరోపికారి అని నవ్వి్మ, కూతు ర్ు పేళ్ళికి వుస్నిపిళంగా న్రూ ర్ు వరహాలు కావలసివస్తేవెళ్ళి ఫ్రూషయ్య నడిగాడ్ు .

ఫ్రూ షియ్య బాధనటించి, "మొన్న ముగ్గ రికి వుూ డు వేల వరహాలు దానవి చ్చాను . నిన్న ఒకడికి వడ్డీ లేకుండా పిదివేల వరహాలు అప్పిచ్చాను . వు రి ఈ రోజున నాదగ్గర పిదివరహాలు కూడా లేవూఅది నీ దు రద ష్టిం!" అనేశాడ్ు .

గత్యంతరం లేక స్రూ రన్న, భూ వు య్య దగ్గరకెళ్ళాడు . ఆయు న, అతడికి వెంటనే డబ్బిచ్చి, ఏడాదిలోగా వడ్డీతో సిహా బాకీ తీర్చకపోతే స్రూ రన్న, అతడి భార్య స్రూ రవ్మ తన ఇంట్లో వెట్టిచాకిరికి చేరాలని పత్రం రాయ్యి ంచు కున్నాడు . స్రూ రన్న సిరేనని ఆ డబ్బుతో కూతు రి పేళ్ళి చేసీ కాపిురానికి పింపాడు . కానీ ఆ ఏడాది సిరిగా పింటలు పిండక డబ్బు సిర్దుబాటు కాలేదు .

జొన్నలగడ్డ రామలక్ష్మి



భూవుయ్య బాకీ తీర్చడానికి వుళ్ళీ ఫూషియ్యనే డబ్బడిగాడు సిూరన్న. ఫూషియ్య కాసేపాలోచించి, ''ఇతరుల సాయుంతో ఎన్నాళ్ళని బ్రతుకీడుస్తాము? నీ వేలు కోరి చెబుతున్నాను. భూమయ్య దగ్గర వెట్టిచాకిరికి చేరిపో. నీకూ, నీ భార్యకూ జీవితాంతం తిండికీ, గుడ్డకూ అసిలు లోటుండదు,'' అన్నాడు.

''అయ్యా, నేనూ, నా భార్యా వెట్టిచాకిరీకి సిద్ధవే. కానీ వూ అబ్బాయి శేఖరుడు ఒప్పుకోవడంలేదు. వాడు అంతోల్పుంతో చదువుకున్నాడు. వ్యాపారం చేసి డబ్బు సింపాదించి, నా బాకీలన్నీ తీరుస్తానంటున్నాడు. ఈలోగా వీు సాయుం కావాలి,'' అన్నాడు సిూరన్న.

''ఐతే, నువ్వు శేఖరుణ్ణి నా కప్పచెప్పి భూవుయ్య దగ్గరచేరు. వాణ్ణి గొప్పవాణ్ణి చేసి వాడి చేతే నీకు వెట్టిచాకిరీ తప్పిస్తాను. అప్పుడు ఊరంతా నీ పౌరుషాన్నీ, నా ఔన్నత్యాన్నీ మెచ్చుకుంటారు. ఇలా ఇప్పటికి పిదికుటుంబాలకు సాయుపడ్డాను. నీది పిదకొండోది,'' అన్నాడు ఫూషియ్య.

సిూరన్న, శేఖరుణ్ణి ఫూషియ్య వద్ద వదిలి, భార్యతో పాటు భూమయ్య వద్ద వెట్టిచాకిరీకి చేరాడు. అప్పుడు శేఖరుడు, ఫూషియ్యను వ్యాపారంలో పెట్టుబడికి వెయ్యి వరహాలిప్పించవుని కోరాడు. ''వెయ్యేం కర్మ! లక్ష వరహాలిస్తాను. కానీ ఒకర్నడిగి తెచ్చే పెట్టుబడితో, ఏ వ్యాపారవూ రాణించదు. నీ తెలివితేటలే వ్యాపారానికి పెట్టుబడి కావాలి. ఒకప్పుడు నేను పిల్లియ్య, రంగడు, భద్రం అనే వుుగ్గురు పేదవాళ్ళను చేరదీసి చదువు వూచెప్పించి పెళ్ళిళ్ళు చేశాను. వ్యాపారం చేసుకోవుని ఒక్కొక్కరికి పిదివేల వరహాలు అప్పిచ్చాను. వాళ్ళు ఏడాది తిరక్కుండా వెనక్కొచ్చి, నేనిచ్చినదంతా నష్టపోయావుని చెప్పి, మళ్ళీ డబ్బడిగారు. నేనివ్వనంటే జనపురం వెళ్ళి అక్కడ వ్యాపారాలు చేసి ల´లు గడించారు. వడ్డీ కూడా అక్కర్లేదన్నా, ఈనాటి వరకు నాకు ఒక్క వరహా కూడా చెల్లు పెట్టలేదు,'' అన్నాడు ఫూషియ్య.

ఆ వూటలకు శేఖరుడు చిన్నబుచ్చుకుని, ''తవురీ కథ నాకెందుకు చెప్పారో కానీ, నేన లాంటివాణ్ణి కాను. నాకిచ్చిన డబ్బును వడ్డీతో కలిపి పువ్వుల్లో పెట్టి మెక్కివ్వగలను,'' అన్నాడు.

ఫూషియ్య చిరునవ్వు నవ్వి, ''నాకు వడ్డీ లెందుకూ? డబ్బు తిరిగొస్తే వేరెవరికైనా సాయుపడొచ్చని, నా ఆశ. కాబట్టి నువ్వు

జనపిఠం వెళ్ళి, ఆ వు గ్గ రినీ కలు పి కో. నీ తెలివంతా ఉపయోగించి వసూలు చేయ్య గలిగి నంత తీసి కో. అదే పెట్టు బడిగా వ్యాపారం మొదలు పెట్టు. బాగ పిడ్డాక నా డబ్బు నాకి చ్చెయ్యి,'' అన్నాడు.

శేఖరు డు జనపురం వెళ్ళాడు. ముందుగా భద్రంను కలిసి జరిగింది చెప్పాడు. భద్రం వు ఖం కోపింతో ఎర్రబడింది. ''పూ షయ్య, గోరంతసాయ్య ం చేసీ, కొండంత చేసీనట్లు ప్రచారం చేస్తాడు. నిజానికాయు న నాకూ, రుంగడికీ, పుల్లయ్యకూ ఇచ్చిందెంతో తెలుసా? ఒక్కొక్కరికి మూడేసీ వరహాలు. మొ దటి వరహా చదువుకు, రెండోది పెళ్ళికి, మూడోది వ్యాపారానికి! ఆయ న మా టలు నమ్మి నాదగ్గర కొచ్చిన నిన్ను చూస్తే జాలేస్తున్నది,'' అన్నాడు.

దానికి శేఖరు డు, ''నేను డబ్బు వసూ లు కు నీ వద్దకు రాలేదు. ఆ పూ షయ్య మా టలు నమ్మి మా నాన్న వెట్టిచాకిరి పాల య్యా డు. ఆయ న మా టలెంత నమ్మదగినవో నీ వృల్లాడిగి తెలు సు కుని, ఆయ నకు తగిన విధంగా బుద్ధి చెప్పాలనే వచ్చాను,'' అన్నాడు.

భద్రం, ''నువ్వాయ నకు బు ద్ధి చెబుతా నంటే, నిన్ను నా వ్యాపారంలో భాగస్వామి ని చేయ్య గలను. ఐతే, అందు కు న మ్మావారం రోజు ల్లోగా, నీ తల్లిదండ్రు లకు వెట్టిచాకిరి తప్పించి, నీ తెలివి నిరూ పించు కోవాలి,'' అన్నాడు.

తర్వాత శేఖరు డు, రంగణ్ణి కలు సి కుని జరిగింది చెప్పాడు. రంగుడు వచ్చే కోపాన్నణుచు కుని, ''ఘోషయ్యకు బుద్ధి చెబుతానంటే, నేను నీ తల్లిదండ్రులకు వెట్టిచాకిరి తప్పించ గలను. అందు కు న మ్మావారం రోజుల్లో, ఓ



అల్లు నింటిపిల్లతో పెళ్ళి సంబంధం కుదు ర్చ కుని, నీ తెలివి నిరూ పించు కోవాలి,'' అన్నాడు.

చివరగా శేఖరు డు, పిల్లయ్య ను కలు సి కుని అంతా చెప్పాడు. భార్య పోతే యాభై ఏళ్ళ వయసులో రెండో పెళ్ళి చేసుకున్నా డాయ న. పెళ్ళీడు కొచ్చిన కూతు రు, సవతి తల్లి అల్లు ందానికీ, కానిదానికీ ప్రతిరోజూ గొడవ పడు తూ ంటే, ఆయ నకు ఇల్లు నరక మైంది. యోగ్యుడిలా కనబడిన శేఖరుడికి, తన కూతు ర్నిచ్చి పెళ్ళి చేస్తు బాగు ంటు ందని తోచి, ''నీకు నా కూతు ర్నిచ్చి పెళ్ళి చేస్తాను. న మ్మా వారం రోజుల్లో పూ షయ్యకు బు ద్ధి చెప్పి, నీ తెలివి నిరూ పించు కోవాలి,'' అని షరతు పెట్టాడు.

కాసపాలోచించగా శేఖరు డికో ఉపాయ ం తట్టింది. పిల్లయ్య కు చెబితే ఆయ న ఎంతో



సింతోషించి, అతడికి వు ప్పే వరహాలిచ్చాడ్రు.
శేఖర్రు డ్రు తిరిగి ఘనపురానికి వెళ్ళి, ఘోష య్యు య్యను కలు సి కుని, "పిళ్లాయ్యు య్య, రంగడ్రు, భద్రం వీ న్రు ంచి ఒక్కొక్కర్రు వ్యూ డేసీ వర హాలు వూ త్రవే తీసి కున్నారట. వడ్డీతో సిహా బాకీ తీర్చేస్తావు ని బలవంతంగా వు ర్నర్రూ కలిసీ, ఈ వు ప్పే వరహాలూ నాకిచ్చి పింపార్రు. వీ ర్రు తీసి కోకపోతే, ఈ ఊరొచ్చి రభసి చేస్తారట!" అంటూ ఆయ్రు న చేతిలో వు ప్పే వరహాలూ మాచాడ్రు.

పిళ్లాయ్యు య్య, రంగడ్రు, భద్రం నిజంగానే ఇక్కడికొచ్చి రభసి చేస్తారని భయ్రు పిడ్డ ఫూ షియ్యు య్య ఒక ˇణం తటపిటాయ్రు ంచి, "సిరేలే! ఈ మాట ఇంకెవ్వరితో అనకు," అని ఆ డబ్బు తీసి కున్నాడ్రు.

"వీ ర్ర నాకు ఆదర్శం! ఎవరికేంచెప్పినా, వీ కులాగే చెబుతాను," అన్నాడు శేఖరుడు.

అందు కు ఫూ షియ్యు య్య సింతోషించగా, శేఖర్రు డాయ్రు న వద్ద సేలమాతీసి కున్నాడ్రు. తర్వాత శేఖర్రు డ్రు ఊళ్ళో కొందర్రు వు ఖ్యు య్య లన్రు కలు సి కుని, "ఫూ షియ్యు య్యగార్రు గోరం తలు కొండంతలు చేస్తారన్నది అబద్ధం. ఆయ్రు న నిజంగానే ఎవరికో వు ప్పేవేల వరహాలు అప్పిచ్చి నిమ్మకు నీరెత్తినట్లు వూరుకున్నాడు. నేనా బాకీని వు క్కుపీండి వసూ లు చేస్తు, వడ్డీతో సిహా ల ˇర్రూ పాయ్రు లొచ్చింది. అందు కు సింతోషించి ఆయన మానాన్నను వెట్టిచాకిరీ న్రు ంచి తప్పించి, నాకు ఉద్యోగంవేస్రు ంచి, పేళ్ళి చేస్రు స్తానని వూ టిచ్చాడ్రు. నేనిక జీవి తంలో స్థిరపడినట్టే!" అని చెప్పాడు.

ఈ వార్త ఊరంతా పాకి పేూ షివ్యన్యనూ చేరింది. ఆయన కంగారు పడి శేఖరు ణ్ణి పిలిచి, "నమ్మానాకిచ్చింది ము ప్పైవరహాలు. ఊళ్ళో లక్ష అని చెప్పావు. నేను నీకే ఉపకారం చేస్తాననలేదు . చేస్తానన్నట్లు ఊళ్ళో చెప్పావు. అంతా దానధర్మాలంటూ వెంటబడి నన్ను దోచాలని, నీ ఆలోచనైతే అది సాగనివ్వను. నీ అబద్ధాల గురించి ఊళ్ళో చెప్పేస్తాను," అంటూ బెదిరించాడు.

అందుకు శేఖరుడు వినయంగా, "ఎవరికేంచెప్పినా మీకులాగే చెబుతానని ముందే మీతో అన్నాను. అప్పుడు మీరు సంతోషించారు కూడా. తమరు మిల్లయ్య, రంగడు, భద్రంలకు మూడేసి వరహాలిచ్చి పదివేలన్నారు. అంటే ముప్పైవరహాలు లేకదా! గోరంతలు కొండంతలు చేయడం తమ పద్ధతే కదా; మెచ్చుకుంటారనుకున్నాను. నచ్చకపోతే, నావి అబద్ధాలని ఊళ్ళో చెప్పేయండి. నేనేమీ అనుకోను," అన్నాడు.

శేఖరుడు చెప్పింది అబద్ధమంటే బయటపడేది తన బండారమే అని గ్రహించిన పేూ షివ్య తేలు కుట్టిన దొంగలా మౌనం వహించాడు. అంతేకాదు. గతంలో మాటిచ్చిన ప్రకారం ఊళ్ళో గుడికీ, బడికీ కలిపి పదివేల వరహాల విరాళమిచ్చాడు. "బుద్ధొచ్చింది. ఇక ఈ జన్మలో గోరంతలు కొండంతలు చేసి గొప్పలు చెప్పుకోను," అని మనసులో అనుకున్నాడు.

ఈలోగా మిల్లయ్య, రంగడు, భద్రం ఘనమిత్రం వచ్చారు. పేూ షివ్యకు తగిన శాస్తి జరిగిందని సంతోషించారు. ఆ తర్వాత భద్రం, శేఖరుడికి తన వ్యాపారంలో భాగమిచ్చాడు. రంగడు, భూమయ్య అప్పు తీర్చి సీతారన్న దంపతులకు పెట్టిచాకిరి తప్పించాడు. మిల్లయ్య అతడికి తన కూతుర్నిచ్చి పెళ్ళి చేశాడు.

శేఖరుడు జనమిత్రానికి మకాం మార్చే ముందు ఘనమిత్రంలో గొప్ప విందు ఏర్పాటు చేసి, "ఈ రోజు నా జాతకమిలా మారిపోవడానికి పేూ షివ్యగారే కారణం!" అని ఊరి పెద్దలకు చెప్పాడు.

"ఒరేయ్, గోరంతలు కొండంతలు చేయకు! అది మంచి అలవాటు కాదు," అన్నాడు పేూ షివ్య కంగారుగా.





పిల్లల ప్రత్యేక సంచిక (నవంబర్ '06)

మే 2006 సంచికలో వెలువడిన ప్రకటన చూశారు కదా!

బహుమతులు

కథలు : ప్రచురింపబడే కథకు రూ. 500లు.

చిత్రాలు : మొదటి బహుమతి రూ. 500లు; రెండవ బహుమతి రూ. 300లు; మూడు ప్రోత్సాహక బహుమతులు : రూ. 200లు.

- ❖ చందమామ వెలువడుతున్న 13 భాషలలో ఏ భాషలోనైనా మీ కథలు పంపవచ్చు.
- ❖ చిత్రాల వివరణ కూడా ఈ భాషలలో ఏదైనా ఒక భాషలో ఉండవచ్చు.
- ❖ మీ ఎంట్రీలకు కింది కూపన తప్పక జతచేయాలి.
  ఫోటో కాపీలు స్వీకరించబడవు

 - - - - - - - - - - - - - - - - - - 

నేను ఈ ఎంట్రీలను పంపుతున్నాను

కథలు : పేరు : 1. ______________________
2. ______________________

చిత్రాలు : అంశం : 1. ______________________
2. ______________________

పేరు ____

పుట్టిన తేదీ ------------ తరగతి --------- పాఠశాల ------------------

----

ఇంటి చిరునామా --

-- పిన్ కోడ్ -----------

ఈ కథలు / చిత్రాలు ఎవరి సాయం లేకుండా మా అబ్బాయి / అమ్మాయి -------- సొంతంగా రాసినవి / వేసినవి అని ధ్రువపరుస్తున్నాను.

తల్లి/తండ్రి   అబ్బాయి/అమ్మాయి









రాకాసిలోయ


10

[బిలమార్గాన్ని కప్పివేసిన పొగలో చిక్కుకున్న బ్రహ్మదండి మాంత్రికుడు, తన శిష్యుణ్ణి బెదిరించి బయటపడేందుకు ప్రయత్నించాడు. కాని, సాధ్యం కాలేదు. ప్రాణాలు కాపాడుకోవడానికి మరో మార్గం కనిపించక వాడు బిలంలో నుంచి బయటికి వచ్చి, రాజగురువుకు చిక్కిపోయాడు. ఆయన వాణ్ణి కర్రకు వేలాడగట్టించి, నగరానికి తీసుకుపొమ్మని భటులకు ఆజ్ఞ ఇచ్చాడు. తరవాత-]

సేనానాయకుడు ముందుగా నగరంలోకి పంపిన సైనికుడు, తప్పెటలూ, తాషా మర్ఫాలూ వాయించే కొందరిని వెంటబెట్టుకుని, నగరంలో చాటింపు వేయించాడు.

చాటింపు వింటూనే జనం గుంపులు గుంపులుగా చేరి కేకలు పెడుతూ, ఆనందోత్సవాలు ప్రారంభించారు. చాలామంది బ్రహ్మదండి మాంత్రికుణ్ణి చూసేందుకు నగర ద్వారం దగ్గిరకు వెళ్ళారు. ముందుగా ద్వారం దాటి నగరం ప్రవేశించినవాడు రాజగురువు. ఆయన శక్తిసామర్థ్యాలవల్లనే మాంత్రికుడు పట్టుబడ్డాడన్న వార్త విన్న ప్రజలు ఆయనను గొప్పగా స్వాగతం ఇచ్చారు. ఆయనకు చేతులెత్తి అందరూ జేజేలు పలికారు.

కొద్దిసేపటి తరవాత సేనానాయకుడూ, అతనికి వెనకగా కావడి బద్దకు వేలాడుతున్న మాంత్రికుడితో సైనికులూ నగర ద్వారం ప్రవేశించారు. మాంత్రికుణ్ణి ఆ స్థితిలో చూసి, ప్రజలు అవహేళన చేస్తూ పెద్ద గోల ప్రారంభించారు. కొందరు మాంత్రికుణ్ణి శిగ పట్టుకుని అటూ ఇటూ ఊపారు. మరి కొందరు వాణ్ణి తిడుతూ కొట్టబోయారు.



సేనానాయకుడు వాళ్ళను వారిస్తూ, ''మంత్రికుడికి ఎలాంటి హానీ జరక్కూడదు. ఇది మహారాజు ఆజ్ఞ. వీడికి తెలిసిన ఒక రహస్యం వల్ల మన రాజ్యం సుభిక్షం కానున్నది. ప్రజలందరూ వెండి బంగారాల్లో మునిగి తేలవచ్చు,'' అన్నాడు.

బ్రహ్మదండి మంత్రికుడు ప్రజలు చేసే కోలాహలం, వాళ్ళనే ఈసడింపు మాటలూ విని అవమానంతో, భయంతో, వణికిపోయాడు. రాకాసిలోయలో లభించనున్న సర్వసంపదలతో రాజ్యాలే జయించాలనుకున్న బ్రహ్మదండి, ఇప్పటి తన నీచస్థితికి కళ్ళవెంట నీరు కార్చసాగాడు. వాడు తనను చుట్టుముట్టి దుర్భాషలాడుతున్న ప్రజలతో, ''అయ్యలారా, నన్ను క్షమించండి, కరుణించండి! బుద్ధి గడ్డి తినటం వల్ల, ఏవేవో పొరపాట్లు చేశాను. వింత జంతువు ఆకారం ధరించి, అడవిలో నానా బీభత్సం చేసినవాడూ, సేనానాయకుణ్ణి చంపినవాడూ, జయమల్లనే నా గాడిదమూర్తి శిష్యుడు; నేను కాదు. చేతనైతే వాణ్ణీ, వాడివెంట ఉన్న కేశవుణ్ణీ కొండల్లో కాపిరిసి పట్టుకోండి,'' అంటూ బావురుమన్నాడు.

బ్రహ్మదండి మంత్రికుడు అన్న మాటలు విన్న ప్రజలు, సైనికులను జయమల్ల గురించీ, కేశవుణ్ణి గురించీ అడిగారు. దానికి జవాబుగా సైనికులు; ఆ ఇద్దరూ కొండల్లో ఎక్కడో కనిపించకుండా దాక్కున్నారని చెప్పారు. ఆ వెంటనే, కాస్త తెగింపూ, కొండంత ఉత్సాహమూ గల కొందరు యువకులు, కర్రలూ, ఈటెలూ తీసుకుని, అడవికేసి పరిగెత్తారు.


కేశవుడూ, అతని ముసలి తండ్రీ, జయమల్లూ, కొండల్లోని ఏనుగుల కొలను దాటి అవతల ఉన్న అరణ్యం చేరారు. చెట్టు కొమ్మలో మాటి, బ్రహ్మమిత్ర నగరానికేసి చూస్తున్న కేశవుడికి, కొందరు మనుషులు జట్లుజట్లుగా అడవిదార్ల వెంట బయలుదేరి, కొండకేసి రావటం కనిపించింది.

తమ కోసం కొండంతా గాలించిన బ్రహ్మమిత్ర సైనికులు, తలలు వాల్చుకుని కొండ దిగి నగరం కేసి పోతున్నారు.

నగరం నుంచి వచ్చేవాళ్ళ చేతుల్లో ఉన్న కర్రలూ, ఈటెలూ చూస్తూనే కేశవుడు తమకు వాళ్ళనుంచి ప్రమాదం రానున్నదని గ్రహించాడు. ఆ వెంటనే అతడు చెట్టు దిగి వచ్చి, తన తండ్రికీ, జయమల్లకూ, రానున్న ఆపి

దను గురించి చెప్పాడు. జయమల్లూ, ముసలివాడూ కూడా చెట్టు ఎక్కి చూశారు. వాళ్ళక్కూడా నగరం వైపు నుంచి వస్తున్న యువకులు కనిపించారు.

ఆ ఇద్దరూ చెట్టు దిగి వచ్చారు. జయమల్లు కేశవుడితో, ''సైనికుల కన్న, ఈ వచ్చే వాళ్ళు ఎక్కువ ప్రమాదకారులు. వీళ్ళు వందల సంఖ్యలో వస్తున్నారు. కనక వాళ్ళు మొత్తం కొండనూ, చుట్టూ ఉన్న అరణ్యాన్నీ చుట్టుముట్టినా చుట్టుముట్టవచ్చు. అలా జరిగితే, మనం చిక్కులో పడిపోతాం. ఇప్పుడు అరణ్యం లోపలి భాగానికి పారిపోయేందుకు కూడా మనకు అట్టే సమయం లేదు,'' అన్నాడు.




కేశవుడికీ, ముసలివాడిక్కూడా అలాగే అనిపించింది. తాము బ్రహ్మమిత్ర వాళ్ళకు చిక్కితే, నానా కష్టాలపాలూ కావలసివస్తుంది. రాజభటులకు చిక్కిపోయిన బ్రహ్మదండి మాంత్రికుడు తమ మీద పగబట్టి ఉన్నాడు. హఠాత్తుగా ముసలివాడికి ఒక ఉపాయం తోచింది. అతడు కేశవుడితో, జయమల్లుతో ఇలా అన్నాడు:

''నన్ను ఏవైనా అడవి తీగలు తెచ్చి కాళ్ళూ చేతులూ కట్టి, ఆ కనబడే రాతిమీద పడుకోబెట్టండి. మీరు వెంటనే బాగా అరణ్యం లోపలికి పారిపోండి. మన కోసం వెతక వస్తున్న వాళ్ళకు మీరు దొరకకుండా నే చూస్తాను.''

ఇందుకు కేశవుడు ఒప్పుకోలేదు. జయమల్లు కూడా అభ్యంతరం చెప్పాడు. రాజగురు మాలోగడ ముసలివాణ్ణి చూసి ఉన్నాడు గనక, బ్రహ్మదండి మాంత్రికుడి శిష్యులు పారిపోయేందుకు సహాయపడ్డాడన్న కారణం చెప్పి, అతణ్ణి శిక్షించగలడని వాళ్ళు నమ్మారు. కాని, ముసలివాడు పట్టు పట్టాడు. ముగ్గురూ శత్రుమూకకు దొరికిపోయే కన్న, కనీసం ఇద్దరైనా సురక్షితంగా ఉండటం మేలు కాదా? అన్నాడు.

''నన్ను, మీ ఇద్దరూ పట్టుకుని కాళ్ళూ చేతులూ కట్టి పడవేసి పారిపోయారని చెపుతాను. ముసలివాణ్ణి; నా మాట వాళ్ళెందుకు నమ్మరు?'' అని ప్రశ్నించాడు కేశవుడి తండ్రి.

చివరకు ముసలివాడి బలవంతం మీద చేసేదేమీ లేక, జయమల్లు అతణ్ణి అడవి తీగలతో కాళ్ళూ చేతులూ కట్టి, ఒక ఎత్తైన రాతి మీద పడుకోబెట్టాడు. తరవాత కేశవుడూ, తనూ ప్రమాదం తొలగగానే, వచ్చి



కలుసుకుంటావని చెప్పి, అరణ్యం లోపలికి పరుగు తీశారు.

కొద్దిసేపటికల్లా, బ్రహ్మపుర నగరవాసులు కొండలూ గుట్టలూ గాలిస్తూ చేసే కోలాహలం ముసలివాడు విన్నాడు. అతడు గొంతెత్తి బిగ్గరగా, "రక్షించండి! రక్షించండి!" అంటూ కేకలు పెట్టాడు.

ఆ కేకలు వింటూనే బ్రహ్మపురం వాళ్ళు కొందరు కర్రలూ, ఈటెలూ ఊపుకుంటూ అక్కడికి వచ్చి, ముసలివాణ్ణి చూసి ఆశ్చర్యపోయారు. "అయ్యా, నా కట్లు విప్పి కాపాడండి. మీరు మాంత్రికుడి శిష్యుల కోసం కొండకోనలన్నీ గాలిస్తున్నారని నాకు తెలుసు. వాళ్ళే నాకీ దుస్థితి కలిగించారు," అన్నాడు.

ఆ వెంటనే నలుగురైదుగురు యువకులు ముసలివాడి కట్లు విప్పసాగారు. కొందరు, "వాళ్ళెటు పోయారు? అరణ్యంలోనే దాక్కున్నారా?" అని ప్రశ్నించారు.

"అయ్యా, వాళ్ళు కాలాంతకులు. పిల్లికి తెలియకుండా దాని పాలు పీకే రకం. మీరు వాళ్ళ కోసం అరణ్యాలన్నీ గాలిస్తారని గ్రహించి, బిచ్చగాళ్ళలాగా వేషాలు మార్చుకుని, బ్రహ్మపురం కేసే పరిగెత్తారు," అన్నాడు ముసలివాడు.

అక్కడ చేరిన వాళ్ళంతా ఔరా అని ముక్కుల మీద వేళ్ళు వేసుకున్నారు. వాళ్ళల్లో బాగా తెలివిగలవాణ్ణనుకునే ఒకడు, "భలే మోసం! మనం ఎక్కడైతే వాళ్ళ కోసం వెతకమో అక్కడికే వెళ్ళారన్న మాట! రాజద్రోహులని తెలిసిపోయిన తరవాత ఎవరైనా నగరం వదిలి అరణ్యాల్లోకి పారిపోతారు. వీళ్ళు అరణ్యాలు వదిలి నగరంలోకి పారిపోయారు! అందువల్లనే వాళ్ళు మన సైనికులకు దొరకలేదు!" అన్నాడు.

ఈవిధంగా ముసలివాడి మాటల్లో అందరికీ నమ్మకం కుదిరిపోయింది. వెంటనే వాళ్ళు, జట్లు జట్లుగా అన్నివైపులకూ పరిగెత్తుతూ, "ఓహో! మాంత్రికుడి శిష్యులిద్దరూ బిచ్చగాళ్ళ వేషాలు వేసుకుని నగరం కేసి పారిపోయారోహో!" అంటూ కేకలు పెట్టారు.

వెంటనే జనం నగరంలో ఉన్న బిచ్చగాళ్ళందర్నీ దొరకపుచ్చుకునేందుకు నగరం కేసి పరిగెత్తారు.

బ్రహ్మదండి మాంత్రికుడి శిష్యుల వేటకు బయలుదేరిన ప్రజలు తిరిగి నగరంలోకి గుంపులు గుంపులుగా వస్తూండగా, రాచనగరులో బ్రహ్మదండి మాంత్రికుడు రాజు

గారి వు ంధు చేతు లు కట్టు కు నిలబడి, తనకు ప్రాణభి ˊ పేట్టవలసీందిగా ఆయ్యు న్ని బతివూ లు కుంటు న్నాడు .

రాజుగార్హూ , రాజగు ర్రు వై , వు ంత్రీ;ాబనా నాయ్యు కుడ్హూ వూ ంత్రికుణ్ణి ప్రిశ్నించి రాకాసీ లోయ్యు రహిస్యివేు దో తెలు సు కోవాలని చూ స్తున్నార్రు . కాని, వు ంధు గా తనకు ప్రాణ హాని జరగదని అభయ్యు ం ఇస్తు తప్పి, తను ఆ రహిస్యిం చెప్పనని మాంత్రికుడు పట్టు పెడ్రు తు న్నాడు .


''నీకేవీు ప్రాణాపాయ్యు ం కలగదని రాజు గారి పి ˊంగా నేను అభయ్యు ం ఇస్తున్నాను ,'' అన్నాడు రాజగు ర్రు మూరాజు అంగీకారసూ చ కంగా తలాడించాడు .

''రాకాసీలోయ్యు లో ఏదో అపై ర్వ ధన రాసు లు న్నవని వు మ్వాచేప్పువూ ట నిజవూ ? నిజవేు త్తేఅంధు కు ర్రు జువేు వు చూ పీస్తావూ?'' అని అడిగాడు రాజగు ర్రు మూవూ ంత్రికుణ్ణి.

''ర్రు జువా? రాజగు ర్రు చూ డావు ణీ! ఉపాసికుల ఊడల వు ర్రి, ఉన్మత్త భైర్రవమూర్తి స్వియ్యు ంగా ప్రత్యక్షమై చెప్పగా, ఈ చెవులతో విన్నాను . అంతకన్న ర్రు జువేవు కావాలి?'' అన్నాడు బ్రహ్మాదండి వూ ంత్రికుడు .

''ఆ వూ టల్లు నవ్వు దగినవేనా?'' అని ప్రిశ్నించాడు రాజగు ర్రు మూ

''భైర్రవా, భైర్రవా! పాపిం హరించు గాక!'' అంటూ వూ ంత్రికుడు రెండు చెవులూ వూ సు కుని, ''ఇరవైయ్యేళ్ళుగా, ఆ భైర వేంద్రు ణ్ణి ప్రిత్య ˊం చేసు కునేందు కు నిష్ఠితో ఉపాసిన చేశాను . ఆఖరు కు, ఆ రాకాసీ లోయ్యు చేరేందు కు తోడ్పడవలసీ మూన్న జాత కుణ్ణి కూడా పెట్టు కున్నాను . తవు ర్రు నా



మాటల్లో నమ్మకం మాచకపోతే, ఇక నాకా కాలభైరవమూర్తి పాదచతుష్టియమే శరణ్యం!'' అంటూ భక్త్యావేశంలో ముందుకు పడిపోయాడు.

''గురువర్యా, వీడు దుష్టుడైనా, గొప్ప భక్తుడిలా వున్నాడు,'' అంటూ రాజు ఆశ్చర్యం కనబడిచాడు. అంతలో ద్వారం వద్ద కలకలం బయలుదేరింది. సునానాయుకుడు అక్కడికివెళ్ళాడు. ఇద్దరు సైనికులు రొప్పుతూ రొప్పుతూ, అతడి ముందుకు వచ్చి నిలబడ్డారు. వాళ్ళను చూస్తూనే రాజగురుమహేల్లు పైపీ, ''లోపలికి రండి! ఏమిటి విశేషం?'' అని అడిగాడు.

''అయ్యా, నగరంలోని యువకులు, కనపడిన బిచ్చగాణ్ణల్లా పట్టుకుని, 'నువ్వా మంత్రికుడి శిష్యుడివేనా, నిజం చెప్పు?' అని గొడ్లను బాదినట్టు బాదుతున్నారు. అడ్డంపొయ్యిన మామీద కూడా వాళ్ళు కర్రలెత్తుతున్నారు,'' అని చెప్పారు సైనికులు.

''ఏమిటీవింత?'' అంటూ రాజు సునానికేసి చూశాడు. ''బ్రహ్మదండి శిష్యులిద్దరూ, బిచ్చగాళ్ళ వేషాలు వేసుకుని, నగరంలో తిరుగుతున్నారని ఒక పుకారు పుట్టింది. అందులో వున్న నిజమెంతో తెలీదు,'' అన్నాడు సునానాయుకుడు.

రాజగురు మహోగ్రాపడిమున్న మంత్రికుణ్ణి కాలితో తన్ని, ''బ్రహ్మదండీ, లేలే, విన్నావా ఈ పుకారు! బిచ్చగాళ్ళ వేషంలో వున్న, శిష్యుల్ని గుర్తుపట్టగలవా?'' అని ప్రశ్నించాడు.


బ్రహ్మదండి మంత్రికుడు చప్పున లేచి నిలబడుతూ, ''గురు ప్రభో! వాళ్ళను బిచ్చగాళ్ళ వేషంలో కాదు, మహారాజుల వేషంలో వున్నా గుర్తుపట్టగలను,'' అన్నాడు ఎంతో ధీమాగా.

అప్పటివరకూ నోరు మెదపకుండా వున్న మంత్రి, ''అయితే, మహారాజా! నగరంలో వున్న బిచ్చగాళ్ళందర్నీ పట్టుకుని ఇక్కడికి తెప్పించవున్నారా?'' అని అడిగాడు.

రాజుగారు సిరేనన్నట్టు తల వూపాడు.

మంత్రీ,సునానాయుకుడూ గది నుంచి బయటికి వెళ్ళారు. వాళ్ళ ఆజ్ఞ కాగానే సైనికులు బిచ్చగాళ్ళందర్నీ వెతికి పట్టుకు వచ్చేందుకు, నగరంలోని అన్ని వీధులకూ పరిగెత్తారు. -(ఇంకావుంది)






బేతాళ కథలు

యక్షులు కట్టిన గుడి

పట్టువదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసీ నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, భీతిగొల్పుతున్న ఈ శ్మశానం మధ్య, కన్నుపొడుచుకున్నా కానరాని కటిక చీకటిలో, నువ్వాకారణ శ్రమకు గురికావడం చూస్తుంటే, నువ్వేమైనా శాపగ్రస్తుడివా అన్న శంక కలుగుతున్నది. శివుడినే ఒకానొక గ్రామ యువకుడు ఎనలేని తెగువతో, సాహసంతో ఒక మహత్కార్యాన్ని సాధించి, బుద్ధిజాడ్యం, అహంకారంలాంటి వాటికిలోనై ఫలితాన్ని జారవిడుచుకున్నాడు. నువ్వు ఒక వేళ నీ ప్రయత్నంలో కార్య



సఫలుడివైతే, ఆ శివుడిలా ప్రవర్తించకుండా ఉండేందుకు, వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్ప సాగాడు:

పూర్వం గంధమితం అనే గ్రామానికి సమీపాన గల, ఒక ఎత్తయిన పర్వతం మీద విశాలమైన దేవాలయం ఒకటి ఉన్నది. ఐతే, అందులో ప్రతిష్ఠితమైన దేవుడెవరో గ్రామస్థులకు తెలియదు. కారణం; ఆ పర్వత శిఖరానికి వెళ్ళడానికి సరైన మార్గం లేదు. ఆ ప్రదేశమంతా విషసర్పాలతో, ముళ్ళపొదలతో బీభత్సంగా మారింది.

ఆ గ్రామంలో శివుడనే ఒక ఇరవై ఏళ్ళ యువకుడుండేవాడు. వాడికి ఊహ తెలిసినప్పటి నుంచీ భక్తుల కథలు వినడం, ఆ తర్వాత చదవడంలో చాలా ఆసక్తి ఉండేది. వాడు మంచి తెలివిగలవాడు; అంతకు మించి తిరుగులేని సాహసి. వాడికి బాల్యం నుంచీ పర్వతం మీది దేవాలయంలోని దేవుణ్ణి దర్శించాలనే కోరిక ఉండేది. ఒక రోజున వాడు తన మనసులోని కోరికను తల్లికి చెప్పాడు. అది వింటూనే ఆమె బెంబేలు పడిపోతూ, ''నాయనా! ఇలాంటి కోరికతో దుస్సాహసానికి పాల్పడకు. మన గ్రామ శివాలయం ఆవరణలో ఉన్న బైరాగి, కొన్నాళ్ళ క్రితం ఆ పర్వతం ఎక్కి, ఆపైనున్న దేవాలయాన్ని చూడాలనే ప్రయత్నంలో ఒక కన్ను పోగొట్టుకున్నాడు,'' అన్నది.

ఆ మర్నాడు శివుడు, బైరాగి వద్దకు వెళ్ళి, తను పర్వతం మీది దేవాలయాన్ని చూడాలనుకుంటున్నట్టు చెప్పాడు. అప్పుడా బైరాగి, శివుడి భుజం తట్టి, ''ఆ పర్వత శిఖరం చేరడం ఏమంత అసాధ్యం కాదు. నేనా పర్వత శిఖరం చేరాను కాని, అక్కడ ఒక కోపిదారి అయిన యక్షుడొకడు శపించిన కారణంగా, కన్నొకటి పోగొట్టుకున్నాను. నువ్వా పర్వత శిఖరం చేరగల ఉపాయం మాత్రం చెప్పగలను; ఆ తర్వాతఅంతా నీ అదృష్టం!'' అని, ఆ ఉపాయమేమిటో చెప్పాడు.


శివుడు, తను బైరాగి దగ్గరకు వెళ్ళిన సంగతి తల్లికి చెప్పలేదు. ఒక వారం రోజులు ఆగి వాడు, ఒకనాటి ఉదయం వేళ, మహాశివుడికి ప్రీతిపాత్రమైన మారేడు దళాలు వెంట తీసుకుని, పర్వతం ఎక్కడానికి బయల్దేరాడు. బైరాగి చెప్పినట్టే పర్వతం దిగువభాగాన, ఒక బండరాయి మీద మహాశివుడి రూపం లీలగా చెక్కబడి ఉన్నది. శివుడా రూపానికి నమస్కరించి, మారేడు దళాలను పాదాలవద్ద కొద్ది

-ుపిమూచి తీసు కుని తలవీు ద పేట్చు కు న్నాడు . ఆ దళాల వుహీవు వల్ల వు త్ర్ఫుర చ్చు కోషూ విషిసిర్వాలు అసిలు దగ్గరకు రామా ఇది బైరాగి ఎంతో శ్రవు ంచి తెలు సు కున్న రహిస్యం!

వు ట్టవు ధ్యాన్నిసివు యూ నికి శివుడు సిగం పిర్వతం ఎక్కగలిగాడు . అంతలో, సిపీు పాన ఉలితో ఎవరో శిల చెక్కుతున్న సవ్వడి వాడికి వినిపించింది. శివుడు అటు కేసీ తల తిప్పి చూ శాడు . విలువైన వస్త్రాభరణాలతో వున్న ఒక దేవతా పిురు షు డు ఉలితో శివలింగం చెక్కుతున్నాడు. ఐతే, అది వు ధ్య వు ధ్య బీటలు వార్రు తు న్నది. బైరాగి చెప్పిన యక్షుడు, ఇతడే అని గ్రహించిన శివుడు , వు ల్లగా అతడి వు ందు కు వెళ్ళి వినయంగా నమస్కరిం చాడు .

దేవతాపిురు షు డు తల ఎత్తి శివుణ్ణి చూ స్తూనే కోపింగా, ''ఓహ్హో, అల్పవూ నమా లకు, నా బోటి యు క్ష డు కూడా ఎంత చు ల కనైపోయా డు ! ఆ వు ధ్య ఒక బైరాగి; ఇప్పిుడు ను వ్వూ. స్వార్థపిరు లైన వీు వూ నమూ వలన, వూ పై జలకు అటంకం కలగకుండా, పిర్వత వూ ర్గాన్ని ధు ర్గవు ం చేశాం. ఐనా, ఎలా ఇక్క డికి రాగలిగావూ? అలనాడు వచ్చిన బైరాగి ఒకకన్ను పొగొట్చు కున్నాడు , ఎరగవా?'' అని ప్రిశ్నించాడు .

ఆ ప్రిశ్నకు శివుడు వినయు ంగా, ''యు క్ష త్తవూ ! వీు రు శపించిన బైరాగి ద్వారా, వీు యు క్ష లు ఈ పిర్వత ప్రాంతాన వు హాశివుడి పిట్ల చేసిన అపిచారాన్ని గు రించి విన్నాను . కొంత కాలం కిందట, పిర్వతం అంచు న వున్న



అడవిలోంచి, ఒక ఆదివాసీ పిర్వతం వీు దికి వేటాడువచ్చి, అక్కడ నిలు వూ లింగాకారాన్ని తలపింపి చేు ఒక బండరాయి ని చూ సీ, దానిని అడవిపి లతోపి జిస్తూ, 'శివా, వు హా శివా' అంటూ ండగా, వీు యు క్ష లు అది గవు నించి, 'ఒరే, వూ ర్ఖుడా! చిట్టడవిలో కీసిరబాసిర తీగలకు పై చిన పి లతో బండ రాయి ని పి జిస్తూ, శివనావు ం జపిస్తావా? ఎంత అపిచారం!' అంటూ రాయి ని పగల గొట్టి, అతణ్ణి అక్కడి ను ంచి తరివే శారు ,'' అని ఇంకా ఏదో చెప్పబోతూండగా, యు క్ష డు వాణ్ణి వారించి, ''నువ్వు చెప్పే యక్షుల్లో నేనొకణ్ణి. నాపేరు యు శోధను డు . ఇదంతా, ఈ పిర్వతం వీు ద తిరు గు తు న్న ఏ యు క్ష డి ను ంచో, ఆ బైరాగి తెలు సు కుని మాటాడు . దీనికన్న ముఖ్యమైన సంగతేమంటే-ఆది వాసీని ఇక్కడి ను ంచి తరివు వేసిన వు రు



క్షణం, మహాశివుడు మేఘగంభీర స్వరంతో, 'కల్లాకపటం ఎరుగని నా భక్తుణ్ణి పరిహసించడమే గాక, అతడు పూజిస్తున్న నా రూపాన్ని పగలగొట్టారు గనక, ఈ పర్వతం మీద నాకొక ఆలయాన్ని నిర్మించి, అందులో ఎలాంటి లోపమూ లేని శివలింగాన్ని ప్రతిష్ఠించండి. నిస్వార్థపరుడైన నా భక్తుడికి మాత్రమే అది సాధ్యపడుతుంది. అంతవరకూ, మీరంతా ఈ పర్వతాన్ని వదిలి మీ లోకాలకు పోలేరు,' అని శాసించాడు," అని చెప్పాడు.

ఇదివిన్న శివుడు అద్భుతం చెంది, "యక్షోత్తమా! ఎలాంటి లోపమూ లేని శివలింగాన్ని తయారు చేయడం అంత కష్టమా?" అని అడిగాడు.

ఆ ప్రశ్నకు యక్షుడు ఉస్సూరుమంటూ, "అవును! ఆలయం అయితే నిర్మించాం కాని, ఏ లోపమూ లేని శివలింగాన్ని తయారు చేయడం అసాధ్యంగా తోస్తున్నది. చూస్తున్నాంగదా? ఈ శివలింగం మధ్యలో బీటలు పడిపోతున్నది," అన్నాడు.

అప్పుడు శివుడు, యక్షుడు చెక్కుతున్న శివలింగానికేసి చూస్తూ, చేతులు జోడించి, "మహాశివా! నిన్ను భక్తితో సేవించుకునే అర్హత, మా బోటి సామాన్య మానవులకు కూడా ఉన్నది. మా గ్రామస్థులే కాక, మరెందరో భక్తులు, మిమ్మల్ని సేవించడం కోసం తపిస్తున్నారు. ఎవరి ప్రయత్నం, ప్రమేయం లేకుండా మీరే స్వయంగా వెళ్ళి ఆలయంలో ప్రతిష్ఠితులు కండి!" అన్నాడు.

ఆ మరుక్షణం బీటలు వారిన శివలింగం నునుపుదేరి నీలికాంతులతో మెరిసిపోయింది. శివుడూ, యక్షుడూ అబ్బురపాటుతో చూస్తుండగానే అది అక్కడ మాయమై ఆలయ గర్భగుడిలో ప్రతిష్ఠితమైంది.

వెంటనే శివుడూ, యక్షుడూ ఆలయంకేసి పరిగెత్తారు. పర్వతం మీదవున్న యక్షులందరూ ఆలయాన్ని చేరి, శివలింగాన్ని అభిషేకించారు.

తర్వాత యక్ష యశోధనుడు, మిగతా యక్షులకు శివుణ్ణి గురించి చెప్పి, అతడితో, "మహాశివుడిపట్ల నీ భక్తి సాటిలేనిది. యక్షులమైన మేము ఎల్లవేళలా ఇక్కడ ఉండడం శాస్త్రసమ్మతం కాదు. మహాశివుడికి ప్రీతిపాత్రుడవైన నువ్వే, ఈ ఆలయ నిర్వహణ బాధ్యతలు స్వీకరించవలసిందిగా కోరుతున్నాను," అన్నాడు.

దానికి శివుడు, "నీ ఆదరణకు చాలా కృతజ్ఞుణ్ణి. నీవు నిర్మించిన ఈ అద్భుత ఆలయాన్ని దర్శించుకునే అవకాశాన్ని మానవులకు కల్పించండి. అలాగే నీ శాపంవల్ల ఒక కన్ను పోగొట్టుకున్న బైరాగికి దాన్ని మళ్ళీ వచ్చేలా చేయండి. అయితే, నేను ఆలయ బాధ్యతలు స్వీకరించలేను. ఇక శెలవు" అని అక్కడినుంచి వెనుదిరిగాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, యక్షులంతటి వాళ్ళకే సాధ్యపడని శివలింగ ప్రతిష్ఠాపన చేసిన శివుడు, వాళ్ళు కోరినా ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికి ఎందుకు నిరాకరించాడు? అది ఇప్పటి తన స్థాయికి తగినది కాదన్న చులకన భావమా? లేక ఆ క్షణంలో ఏదైనా బుద్ధిమాంద్యానికి లోనయ్యాడా? ఇవేమీ కాక, వాడిలో మరేదైనా స్వార్థబుద్ధి చోటు చేసుకున్నదా? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "బాల్యం నుంచీ భక్తుల కథలు వినడం, చదవడంలో ఆసక్తిగలవాడు గనకనే శివుడు, ఎవరూ సాహసించని పర్వతం మీదికి ధైర్యంగా వెళ్ళగలిగాడు. అక్కడ వాడి భక్తి ప్రభావం కారణంగానే శివలింగ ప్రతిష్ఠాపన జరిగింది. ఆ అద్భుతాన్ని స్వయంగా తిలకించిన వాడిలో భక్తిభావం ఇనుమడించడం, ఆధ్యాత్మిక విషయాల గురించి మరింత లోతుగా తెలుసుకోవాలన్న జిజ్ఞాస కలగడం సహజం. అందువల్ల వాడిలో ఆలయ నిర్వహణ పట్ల చులకన భావం లేదని తెలుస్తున్నది. అలాంటి భక్తి ప్రపత్తులు గల వ్యక్తుల్లో బుద్ధిమాంద్యం, స్వార్థంలాంటివి ఉండేందుకు ఏమాత్రం అవకాశంలేదు. శివుడిలోని, మహాశివుణ్ణి చూడాలన్న కోరిక కేవలం స్వార్థం కాదు. అదొక మహోన్నతమైన తపన. మానవ ప్రేమను తనలో ఇముడ్చుకున్న దివ్యరూపం. ఆలయంలో శివుణ్ణి దర్శించాక, అతడు అక్కణ్ణించి వెళ్ళడం మరిన్ని ఆధ్యాత్మిక శిఖరాలను అధిరోహించడానికే గాని స్వార్థంతో కాదు. అది విశాల మానవకల్యాణంతో ముడిపడినది," అన్నాడు.

రాజుకు ఈ విధంగా వక్షనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : ఎస్. శివనాగేశ్వరరావు రచన]





చెట్లకు పెళ్ళి



చెట్లు చేమలను సైతం దైవంగా పూజించే సంప్రదాయం మనదేశంలో ఉంది. ఆ చెట్లకు పెళ్ళిళ్ళు చేయడం కూడా అరుదైన విషయం కాదు. ఆవిధంగా మధ్య కేరళ తెనకుర్స్సిలోని శివాలయ ప్రాంగణంలోని అరవైయేళ్ళ మర్రి చెట్టుకూ, ఇరవై అయిదేళ్ళ వేప చెట్టుకూ ఇటీవల సంప్రదాయబద్ధంగా పెళ్ళి జరిపించారు. ఆలయ పూజారి మొదట మర్రిచెట్టుపై పవిత్ర జలం చల్లి, దాని బోదెచుట్టూ తెల్లటి వస్త్రాన్ని చుట్టాడు. ఇది పెళ్ళి కొడుకు వస్త్రధారణ. ఆ తరవాత వేపచెట్టుకు ఎర్రపట్టు చీర కట్టాడు. ముహూర్తసమయం సమీపించగానే, పూజారి బంగారు తాలిబొట్టును తీసి, అక్కడ చేరిన భక్తుల వేదమంత్రాలు చుట్టుపక్కల మార్మోగుతుండగా మర్రిచెట్టు తరఫున వేపచెట్టుకు మాంగల్యధారణ చేశాడు.

తలలు లేని విగ్రహాలు



తమిళనాడు వేలూరు జిల్లాలో కొన్ని అమ్మవారి ఆలయాల ముందు ముఖ్యంగా ద్రౌపది ఆలయాల వద్ద తలలు లేని విగ్రహాలు కనిపిస్తాయి. ఆలయంలో జరిగే ఉత్సవ సమయాల్లో మాత్రం తలలను అతికిస్తారు. ఇతర సమయాలలో విగ్రహాలు తలలతో పూర్తిగా కనిపిస్తే గ్రామానికి అతివృష్టి, అనావృష్టి, అగ్నిప్రమాదాలు వంటి అరిష్టాలు వాటిల్లుతాయని ఒక నమ్మకం. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులకు విజయం కాంక్షిస్తూ, తనను బలిచేసుకున్న అర్జున కుమారుడు అరవాణన (ఇలావంతుడి) విగ్రహంగా దీనిని చెబుతారు. అందువల్ల అతడు తలలేకుండా కనిపిస్తాడు.

హిమాచల ప్రదేశ్ జానపద కథ

ఇద్దరన్నదమ్ములు

ఛత్రపూర్ రాజ్యాన్ని జ్ఞానచంద్ అనే రాజు పరిపాలించేవాడు. పేరుకు జ్ఞానచందే తప్ప, ఆయన గుణగణాలలో గాని, స్వభావంలో గాని మచ్చుకు కూడా జ్ఞానం కనిపించేది కాదు. ప్రజల సంక్షేమం పట్ల ఏమాత్రం శ్రద్ధ కనబరిచేవాడు కాదు. వ్యవసాయాభివృద్ధికి బావులు, చెరువులు తవ్వించడం, బాటలు వేయడం మొదలైన వాటిని పూర్తిగా ఉపేక్షించాడు. దాంతో ప్రజలు తినడానికి తిండి, తాగడానికి నీళ్ళు లేక తరచూ కరువు కాటకాలతో కటకటలాడసాగారు. అయినా రాజు జ్ఞానచంద్ ఇలాంటి పరిస్థితులలోనూ ప్రజల మీద మోయలేని పన్నులు విధించేవాడు. వాటిని చెల్లించలేక ప్రజలు చెప్పలేని బాధలు అనుభవిస్తూ, ఏం చేయడమా అని తీవ్రంగా ఆలోచించసాగారు.

ఒక గ్రామం పొలిమేరలో ఉన్న మర్రిచెట్టు కింద గుమిగూడి చర్చిస్తున్న గ్రామ ప్రజలను ఉద్దేశించి ఒకాయన, "ఇలాగే చూస్తూ కూర్చుంటే మన గతి ఏమవుతుంది? మనలో మనం మథనపడ్డంవల్ల ఒరిగే ప్రయోజనం శూన్యం. ఇక ఏమాత్రం సహించడానికి వీలు కాదు!" అన్నాడు.


ఆ మాటలన్న వ్యక్తి పేరు కుంజీలాల్. ఆయన ఇప్పటి రాజు జ్ఞానచంద్ తండ్రి మహారాజు అతుల్యచంద్ సైన్యంలో సైనికుడిగా అనేక యుద్ధాలలో పాల్గొన్నవాడు. ఆ మాజీ సైనికుడు ఇప్పుడు తమ సమస్యలకేదైనా పరిష్కారం చూపగలడా అని గ్రామ ప్రజలు ఆతృతగా ఎదురు చూడసాగారు.


"మొదట పన్నులు చెల్లించడం మానేద్దాం. పన్ను వసూలుకు వచ్చే అధికారి వట్టిచేతులతో తిరిగి వెళ్ళనీ. ఆ తరవాత రాజు ఏం చేస్తాడో చూద్దాం," అన్నాడు కుంజీలాల్ సాలోచనగా.

"అవును. అలాగే చేద్దాం. ఒకవేళ అధికారి తిరిగి వెళ్ళనంటే నాలుగు తగిలించి మరీ పంపిద్దాం," అన్నారు, అన్నాళ్ళు ఎంతో ఓర్పుతో కష్టాలను భరించిన గ్రామస్థులు ధైర్యాన్ని కూడదీసుకుంటూ.

పన్నులు వసూలు చేసే అధికారి అదృష్టమో ఏమో గాని అటువంటి పరిస్థితి ఏర్పడలేదు. పన్నులు చెల్లించడానికి నిరాకరించిన గ్రామానికి పన్నులు వసూలు చేసే అధికారిని కాకుండా, గ్రామస్థుల మీదికి సైనికులను పంపడానికి నిర్ణయించాడు రాజు.

గ్రామం పొలిమేరలో రాజధాని నుంచి సైనికులు కొందరు వచ్చి విడిది చేసి రాజు రాక కోసం





ఎదురు చూస్తున్నారని కొందరు గ్రామస్థులు కుంజీలాలకు చెప్పారు. ఆ వార్త విని కుంజీలాల్ ఏమాత్రం భయపడలేదు. తమ్ముడు కీర్తిలాలను వెంటబెట్టుకుని వెళితే, రాజు సేనలను సులభంగా ఎదుర్కొని పారదోలవచ్చు అనుకుని అతని వద్దకు వెళ్ళాడు.

అయితే, పిరికివాడైన కీర్తిలాల్ అన్న వచ్చిన ఉద్దేశం గ్రహించి, "క్షమించు అన్నయ్యా. ఆరోగ్యం బాగా లేదు. పూర్తి విశ్రాంతి తీసుకోమని వైద్యులు సలహా ఇచ్చారు," అన్నాడు బాధ నటిస్తూ.

ఆ మాట విని కుంజీలాల ఆశ్చర్యం చెందలేదు. ఆశాభంగానికి గురికాలేదు. గ్రామంలోని యువకులందరినీ కూడగట్టుకుని రాజు సైనికులను ఎదుర్కొన్నాడు. అదృష్టవశాత్తు, గ్రామ యువకులు సైనికులకన్నా అధిక సంఖ్యలో ఉండడంతో, వాళ్ళు సైనికులను ధైర్యంగా ఎదుర్కొని సులభంగా ఓడించారు.

విజయం సాధించి వచ్చిన గ్రామ యువకులకు కీర్తిలాల గ్రామస్థులతో కలిసి ఘన స్వాగతం పలికాడు. అన్నను తెగమెచ్చుకున్నాడు. "అన్నయ్యా, నువ్వు పిలిచినప్పుడు నిజంగానే నేను నీతో రావాలనుకున్నాను. అయినా నా వైద్యుడి సలహాను జవదాటలేక పోయాను. అయినా, సైనికుల నుంచి కొల్లగొట్టిన దాంట్లో నాకూ కొంత ఇవ్వు. ఎంతయినా, నీ తమ్ముణ్ణి కదా?" అన్నాడు.

కుంజీలాలకు తమ్ముడితో గొడవ పడడం ఇష్టంలేదు. అందువల్ల సైనికుల నుంచి కొల్లగొట్టిన దానిలో కొంత ఇచ్చి అతన్ని సంతోషంగా సాగనంపాడు.

రాజు జ్ఞాన్‌చంద్ తనను విజయోత్సాహంతో అట్టేకాలం ఉండనివ్వడనీ, తనను శిక్షించడానికి తగిన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడనీ కుంజీలాల గ్రహించాడు. తనను గురించి భయపడ లేదు గాని, తన భార్యను తలుచుకుని విచార గ్రస్తుడయ్యాడు. ఆయన భార్య గంగాదేవి నిండు చూలాలు. ఆయన ఒకనాడు, "గంగా, రాజు నన్ను శిక్షించాలన్న కసితో నీకు హాని కలిగించవచ్చు. అందువల్ల నిన్ను దూరంలో ఉన్న సురక్షితమైన ఒక కొండ గుహలో వదిలిపెడతాను. అక్కడ నీకు ఎలాంటి హానీ జరగదు. ఇక్కడి ప్రమాదకర పరిస్థితులు కుదుటపడ్డాక నేనే వచ్చి నిన్ను తీసుకు వస్తాను," అన్నాడు.

భర్తను ఒంటరిగా వదిలి వెళ్ళడానికి గంగాదేవి మొదట ఒప్పుకోలేదు. "ప్రభూ, మీరు వెళ్ళి రాజుగారికి క్షమాపణలు చెప్పుకుంటే సరిపోతుంది కదా. ఆయన తప్పక క్షమించగలడు," అని ప్రాధేయపడింది.

"అది జరగని పని గంగా. మన రాజు అలాంటి రకం కాదు. నిరుపేదలైన గ్రామ ప్రజలను అతడు వేధించడం చూస్తున్నాము కదా! రాజు తన వైఖరిని మార్చుకునే వరకు నేను పోరాడక తప్పదు," అన్నాడు కుంజీలాల దృఢనిశ్చయంతో.


ఒక తిరుగులేని నిర్ణయానికి వచ్చిన భర్తతో వాదించి ప్రయోజనం లేదని గ్రహించింది గంగాదేవి. అందువల్ల కావలసిన ఆహార పదార్థాలను, వస్తు సామగ్రిని తీసుకుని భర్తవెంట, ఆయన చెప్పిన కొండ గుహను చేరింది. గుహలో ఆమెకు కావలసిన వసతి సౌకర్యాలు కల్పించాడు కుంజీలాల. ఆ తరవాత, "గంగా, మన బిడ్డ అసమాన వీరుడుగా పెరిగి పెద్దవాడై మన శత్రువులను తుదముట్టించగలడు. నువ్వేమీ భయపడవద్దు. నేను త్వరలో తిరిగివస్తాను," అని భార్యకు ధైర్యం చెప్పి, బరువెక్కిన హృదయంతో అక్కడి నుంచి బయలుదేరాడు.

కొన్ని రోజులు గడిచాయి. కుంజీలాల సాయం కోరుతూ రాజు అతని వద్దకు తన దూతను పంపాడు. రాజ్యం దక్షిణ సరిహద్దు ప్రాంతంలో తిరుగుబాటు బయలుదేరిందనీ, దానిని కుంజీలాల అణచివేసినట్టయితే-కుంజీలాల గ్రామ ప్రజలు పన్నులు చెల్లించకుండా మునుముందు శాంతి సౌఖ్యాలతో హాయిగా ఉండవచ్చునీ దూత, రాజు సందేశం వినిపించాడు.

రాజు మాట పట్ల అంతగా నమ్మకం లేకపోయినప్పటికీ, కుంజీలాల తన గ్రామం మేలు కాంక్షించి ఆ పనికి పూనుకోవాలని నిర్ణయించాడు. మళ్ళీ తమ్ముడు కీర్తిలాల సాయం కోరాడు. అతడు అన్న వెంట వెళ్ళడానికి అంగీకరించాడు. విజయం సాధించినట్టయితే, రాజు నుంచి విలువైన బహుమతులు పొందవచ్చని ఆశించాడు. ఇద్దరన్నదమ్ములూ తిరుగుబాటు జరుగుతున్న ప్రాంతంకేసి బయలుదేరారు. తీరా అలజడి ప్రదేశాన్ని సమీపిస్తున్న సమయంలో కీర్తిలాల ఇంటికి తిరిగి వెళ్ళాలని నిర్ణయించి, "అన్నయ్యా, నాకు తలనొప్పి తీవ్రంగా ఉంది. అడుగు వేయలేనంతగా నీరసం ముంచుకొస్తున్నది. నేను నీ వెంట రావడం నీకు అదనపుభారమే తప్ప ఉపయోగం ఉండదు," అన్నాడు.

కుంజీలాల, అతన్ని వెనక్కు పంపేసి తను మాత్రం తిరుగుబాటును అణచడానికి వెళ్ళాడు. తిరుగుబాటు చేస్తున్న ఆ గ్రామ పెద్దలు కుంజీలాల మంచితనం, ధైర్యం గురించి అంతకు ముందే విని ఉండడంవల్ల ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో అలజడిని మానుకుంటే-రాజువైపు నుంచి వేధింపులను మానిపించి చక్కగా పరిపాలించే విధంగా చేయిస్తానని కుంజీలాల వారికి నచ్చజెప్పాడు. కుంజీలాల మాట మీద వారికి నమ్మకం కుదరడంతో-రాజుకు వ్యతిరేకంగా జరుపుతున్న తిరుగుబాటు ఉద్యమాన్ని ఉపసంహరించుకోవడానికి అంగీకరించారు.

సైనికబలాన్ని ఉపయోగించకుండా, ఎలాంటి రక్తపాతం లేకుండా తిరుగుబాటును అణచగలిగి





ఆనందించలేదు. "సిరిసిరి, ఇక్కడే కొన్నాళ్ళుండి ఆస్థాన సేవకులు గా చేరండి. నా ఆస్థానంలో ఇంత వరకు సేవకులు లేరు," అన్నాడు ముక్తసిరిగా.

కొన్నాళ్ళ గడిచే సరికి, ఇద్దరన్నదమ్ముల మధ్య గొప్ప అనురాగాలు లేవని రాజు గ్రహించాడు. కీర్తిలాల ధనాశాపరుడనీ, డబ్బుకు ఎలాంటి హీనకార్యాన్నైనా పాల్పడగలడని కూడా పసిగట్టాడు.

కుంజీలాలను కీర్తిలాల చేతులతోనే కడతేర్చే మార్గం ఆలోచించాడు. కీర్తిలాలను ఒకరోజు మంచిగా చేరబిలిచి, అన్నను హత మార్చినట్టయితే, అతనికి తన కుమార్తెనిచ్చి వివాహం చేస్తానని ఆశ చూపాడు.

కీర్తిలాల అన్నతో కలిసి ఒకేగదిలో పడుకుని నిద్రపోవడం వల్ల, రాజు చెప్పినట్టు చేయడం అతనికి చాలా సులభమైపోయింది. గుట్టు చప్పుడు కాకుండా ఆ దారుణ కృత్యాన్ని పూర్తి చేసి, రాజు వద్దకు వెళ్ళాడు కీర్తిలాల, రాజు కుమార్తెను పెళ్ళాడు దామన్న దురాశతో.

అయితే, రాజు, "తోడ బుట్టిన అన్న మీద ఇంత గ్రోవు, కనికరం లేకుండా రాక్షసుడిలా ప్రవర్తించిన నీకు ఎవడైనా కుమార్తెనిచ్చి పెళ్ళి చేయగలడా? నువ్వు చేసిన నేరానికి నీకు మరణ దండన విధించాలి. నా ప్రోద్బలంతో చేశావుగనక, యావజ్జీవకారాగార శిక్ష విధిస్తున్నాను," అంటూ భటులకు అప్పగించాడు.

అదేసమయంలో అక్కడ కుంజీలాల గ్రామంలో, కుంజీలాల విజయంతో తిరిగి రాగలడని, ఆయనను ఘనంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేస్తున్న ప్రజలు ఆయన మరణవార్త విని తలపైపిడుగు పడ్డట్టు విలవిలలాడి పోయారు. అదీ తమ్ముడి చేతిలో మరణించాడని తెలియడంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు.

కొండ గుహలో ఉన్న గంగాదేవి భర్తకోసం ఎదురు చూడసాగింది. రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు గడిచిపోయినా అయన నుంచి

...నందుకు కుంజీలాల ఎంతో సంతోషించాడు. ఈ శుభవార్తను రాజుకు తెలియజేయడానికి ఉత్సాహంతో బయలుదేరాడు. మార్గమధ్యంలో కీర్తిలాల కనిపించడంతో, "ఇంకా ఇంటికి వెళ్ళ లేదా?" అని అడిగాడు.

"అక్కడి ప్రజలు నీకేదైనా హాని చేయగలరేమో అన్న అనుమానం కలిగి ఇక్కడే ఆగిపోయాను, అవసరమైతే వచ్చి సాయపడదామని," అన్నాడు కీర్తిలాల. తమ్ముడి అసలు ఉద్దేశం గ్రహించి నప్పటికీ కుంజీలాల అతనికి కృతజ్ఞతలు తెలియజేసి, "చాలా సంతోషం. రాజభవనానికి వెళుతున్నాను. నువ్వూ రా," అన్నాడు.

"అవశ్యం. తప్పకుండా వస్తాను. రాజుగారు ఇచ్చే బహుమతులను తీసుకు వెళ్ళడానికి తోడు ఉండాలి కదా?" అంటూ అన్న వెంట బయలుదేరాడు కీర్తిలాల.

అయితే, అన్నదమ్ములను చూసీగానీ, వాళ్ళు తెచ్చిన సంతోషకరమైన వార్తను వినిగానీ రాజు

ఎలాంటి సమాచారమూ రాకపోవడంతో విచార పడసాగింది. అయితే, కొడుకు వజ్రలాలను సక్రమంగా పెంచసాగింది.

ఆ తల్లీకొడుకులు ఉంటున్న గృహ సమీపంలోనే మరొక గృహంలో ఒక ముని తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. ఆయనకు కొన్ని అద్భుత శక్తులు ఉన్నాయి. ఒకనాడాయన దాపులనున్న సెలయేట్లో స్నానం చేసి వస్తూ గృహ సమీపంలో ఆడుకుంటున్న వజ్రలాలను చూసి ఆశ్చర్యపోయాడు. వజ్రలాల మునిని తల్లి వద్దకు తీసుకు వెళ్ళాడు. గంగాదేవి తన బాధలను మునికి చెప్పుకున్నది.


ముని దివ్యదృష్టితో కుంజీలాలకు వాటిల్లిన అపాయాన్ని తెలుసుకున్నాడు. వజ్రలాలకు విద్యాబుద్ధులు నేర్పి, వాడి తండ్రిని హతమార్చిన వారి మీద పగ సాధించేలా చేస్తానని గంగాదేవికి మాట ఇచ్చాడు. ఆ ప్రయత్నంలో తన బిడ్డకు ఎలాంటి ఆపదా వాటిల్లకూడదని గంగాదేవి భయపడింది. అలాంటి భయం వద్దని ముని ఆమెకు ధైర్యం చెప్పాడు. ధరిస్తే మాయమైపోయే ఒక చొక్కాను ముని వజ్రలాలకు ఇచ్చాడు. వజ్రలాల అమ్మ దీవెనలు, ముని ఆశీస్సులు పొంది, ముని ఇచ్చిన చొక్కాను వేసుకుని అదృశ్యంగా రాజభవనం కేసి బయలుదేరాడు. ఏమాత్రం ఇబ్బంది లేకుండా రాజభవనంలో ప్రవేశించాడు.

‘‘జ్ఞానచంద్, ఈ రోజుతో నీ పాపం పండింది. నీ మాట నమ్మిన నా తండ్రిని మోసగించావు; సొంత తమ్ముడి చేతే చంపించావు. ఆయన తమ్ముణ్ణే ఈ నేరం చేయడానికి పురికొల్పావు. ఇది స్వయంగా హత్యచేయడంకన్నా వందరెట్లు ఘోరమైనది,’’ అన్న మాటలు విని రాజు జ్ఞానచంద్ హడలిపోయాడు. మాటలు ఎక్కడి నుంచి వస్తున్నాయో గ్రహించలేకపోయాడు.

‘‘నువ్వెవరు? ఎక్కడి నుంచి మాట్లాడుతున్నావు?’’ అని అడిగాడు రాజు వణుకుతున్న కంఠస్వరంతో.

‘‘నీకది తెలియనవసరం లేదు!’’ అన్నాడు, వజ్రలాల అదృశ్యంగానే. మరుక్షణమే రాజు కింద పడి గిలగిల తన్నుకుంటూ ప్రాణాలు వదిలాడు.

వజ్రలాల తల్లి వద్దకు తిరిగివెళ్ళాడు. స్వగ్రామానికి తిరిగి వెళ్ళవలసిన సమయం ఆసన్నమయిందని చెప్పి ముని, తల్లీకొడుకులను వెంటబెట్టుకుని వాళ్ళ గ్రామానికి వచ్చి, గ్రామస్థులకు జరిగింది వివరించాడు. గ్రామస్థులు, పరమానందం చెందారు. వజ్రలాలను తమ నూతన నాయకుడిగా కీర్తించారు!



చందమామ కబుర్లు

ఇంగ్లాండులో భారతీయ ఉత్సవాలు



బ్రిటిష్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో దీపావళి జరుపుకున్నారనీ, లండన్ నగరంలోని హిందువులు థేమ్స్ నదిలో గణేశ నిమజ్జనం జరిపారనీ వెలువడిన వార్తలు హిందువులకు ఆనందం కలిగించే విషయం అనడంలో ఆశ్చర్యంలేదు. పుణే నుంచి తెప్పించిన గణేశ విగ్రహానికి మూడు రోజుల పాటు పూజలు జరిపి, ఆ తరవాత నిమజ్జనానికి తీసుకు వెళ్ళారు. ఇందులో వివిధ రంగాలకు చెందిన దాదాపు పదివేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఇంగ్లాండులోని హిందూ కల్చర్ అండ్ హెరిటేజ్ సొసైటీ గణేశ చతుర్థి ఉత్సవాన్ని ఏర్పాటు చేసింది. హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఒక పెద్ద హాలులో, పెద్ద పెద్ద సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ప్రదర్శనకు ఉంచారు. పలువురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, లార్డ్స్, బారోనెస్‌లు ఈ ఉత్సవానికి హాజరయ్యారు.

ప్రధాన మంత్రి టోనీ బ్లెయర్ తన ప్రత్యేక సందేశంలో, ''బ్రిటన్ విజయానికి భారతీయ సంతతి ప్రజానీకం చేస్తున్న మహత్తర కృషిని గురించి ఆలోచించడానికి ఇదొక చక్కని అవకాశం మనకందరికీ కల్పిస్తున్నది,'' అన్నారు.

అంతరిక్షంలో మూడు దృగ్విషయాలను చూసిన విలక్షణ మాసం!



ఆరు వేల సంవత్సరాలకు ఒకసారి ఒక్క నెలలోపల జరిగే మూడు అంతరిక్ష అద్భుతాలు గత అక్టోబర్‌లో జరిగాయి. రెండు గ్రహణాలు, అంగారక గ్రహం భూమి సమీపంలోకి రావడం ఒక్క నెలవ్యవధిలోనే జరిగాయి. ఒకే చోటి నుంచి ఈ మూడు దృగ్విషయాలను వెయ్యేళ్ళకు ఏ ఒక్కరూ చూడలేరని అంతరిక్ష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అక్టోబర్ 3వ తేదీ సూర్య గ్రహణం, అక్టోబర్ 17న చంద్రగ్రహణం ఏర్పడడంతో పాటు అక్టోబర్ 30వ తేదీ అంగారక గ్రహం భూమికి 69 45 మిలియన్ కి.మీ. సమీపంలోకి వచ్చింది!

చందమామ క్విజ్ - 5

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు రాసిన ఒకరికి బహుమతి రూ. 250లు.*


ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి-డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివినవి జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్టయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

<u>మీరు చేయవలసిందేమంటే</u>: 1. సమాధానాలు రాయండి. 2. మీ పేరు, వయసు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. చందాదారు అయితే, ఆ నంబర్ రాయండి. 4. కవరు మీద చందమామ క్విజ్ - 5 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపండి. 5. జూన్ నెలాఖరులోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 6. ఆగస్ట్ నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. ఒకరి దస్తూరీని బట్టి ఆ మనిషి వ్యక్తిత్వాన్ని చెప్పే శాస్త్రం పేరేమిటి?
2. మంటల నుంచి ఒక తొండను కాపాడినందు వల్ల వ్యాధుల్ని నయం చేసే పళ్ళను కాచే ఆపిల్ మొక్కను కానుకగా పొందిన యువకుడు ఎవరు? ఏ దేశ పూర్వగాథలో వస్తాడు.
3. తీర్థంకరులు మొత్తం ఎంతమంది?
4. మనం ఇప్పుడు ఉపయోగించే పెన్సిళ్ళను ఎవరు, ఎప్పుడు తయారు చేశారు?
5. సముద్రజలాలను పెద్ద పెద్ద పాత్రలలో ఆవిరయ్యేలా చేసి ఉప్పును మొట్టమొదట తయారు చేసినవారెవరు?
6. ప్రతిదానికీ ఇతరుల సలహాల మీద ఆధారపడితే, మనం చిక్కుల్లో పడడంతోపాటు ఎదుటివారూ ఇబ్బందుల పాలు కాక తప్పదు. ఈ నిజాన్ని నిరూపించే కథ పేరేమిటి?

7. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?



గాజుల మల్లయ్య

రామాపురం అనే గ్రామంలో మల్లయ్య గాజులు అమ్ముకుని పొట్టపోసుకునేవాడు. తెల్లవారగానే ఇంత గంజితాగి, గాజుల మలారాన్ని భుజాన తగిలించుకుని బయలుదేరేవాడు. ఇరుగుపొరుగు గ్రామాలు తిరిగి వ్యాపారం ముగించుకుని సాయంకాలానికి తిరిగివచ్చేవాడు.

మల్లయ్య దగ్గర నాణ్యమైన గాజులు న్యాయమైన ధరకే లభించడంవల్ల, ఆడవాళ్ళందరూ అతని వద్దే గాజులు తొడిగించుకునేవాళ్ళు.

గాజుల మల్లయ్య రోజూ ఉదయం బయలుదేరి వెళ్ళేప్పుడు ఊరి పొలిమేరలో ఉన్న గ్రామదేవతకు మొక్కుకుని వెళ్ళేవాడు. అదేవిధంగా సాయంకాలం తిరిగి వచ్చేప్పుడు గుడి ముందు మలారం దించి, కొంతసేపు కూర్చుని దేవతకు మొక్కుకుని ఇంటికి వెళ్ళేవాడు.

రోజూలాగే ఒకరోజు మల్లయ్య తన వ్యాపారం ముగించుకుని ఇంటికివచ్చి, భోజనం చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో తలుపు మీద చప్పుడయింది. మల్లయ్య గాఢనిద్రలో ఉండడంవల్ల, తలుపు మీద చప్పుడు వినిపించలేదు. అయినా తలుపు మీద చప్పుడవుతూనే ఉంది. కొద్దిసేపటికి మల్లయ్యకు మెలకువ వచ్చి, తలుపు తెరిచాడు. బయట ఎవరూ లేరు. రెండు చేతులు మాత్రం గాలిలో కనిపిస్తూ, ''మల్లయ్యా, నాకు గాజులు



తొడగవ ?'' అన్న స్త్రీకంఠం వినిపించింది. మల్లయ్య ఇంట్లోకి వెళ్ళి గాజులు తెచ్చి రెండు చేతులకూ తొడిగాడు. వెంటనే రెండు చేతులూ మాయమైపోయాయి.

మళ్ళీ మరుసటి రోజు రాత్రి తలుపు మీద చప్పుడు కావడం, మల్లయ్య తలుపు తెరవడం జరిగింది. ఈ సారి అదే గొంతు, ''మల్లయ్యా, నా గాజులు బావున్నాయా ?'' అని అడిగింది గాలిలోకి గాజుల చేతులను గలగలలాడిస్తూ. ''ఆ! నీ చేతులకు ఈ గాజులు చాలా బావున్నాయి,'' అంటూ మల్లయ్య వెళ్ళి పడుకున్నాడు. మూడో రోజు రాత్రి గాలిలోని గాజుల చేతులగొంతు మల్లయ్య తలుపు తట్టి అతన్ని నిద్ర లేపింది. మల్లయ్య కళ్ళు నలుపుకుంటూ వెలుపలికి వచ్చి, ''అమ్మా, నువ్వు నాకు కనిపించవూ ఇంతకూ నువ్వెవరు? నన్నెందుకు నిద్రపోనివ్వకుండా ఇబ్బంది పెడుతున్నావు?'' అని అడిగాడు.

''మల్లయ్యా, నేను ఎవరైతేనేంగాని, నా చేతులకు గాజులు తొడిగిన నీకు ఏదైనా ప్రతిఫలం ఇవ్వాలని ఉంది. ఏం కావాలో కోరుకో,'' అన్నది ఆ స్త్రీ కంఠస్వరం.

''ఏం కోరుకుంటాను తల్లీ! నాలుగు ఊళ్ళు తిరిగి వ్యాపారం చేసుకునే సత్తువ నా కాళ్ళకు ఉంటే చాలు. కష్టపడి నా భార్యాబిడ్డలను పోషించుకుంటాను. మనసెరిగి నడుచుకునే భార్యా, నా మాట జవదాటని పిల్లలూ ఉన్నారు. ఇంతకు మించి నాకేంకావాలి. వాళ్ళకు ఎలాంటి కష్టమూ రాకుండా చూసుకో. అదే పదివేలు!'' అన్నాడు మల్లయ్య.

''మల్లయ్యా! నీ మంచి మనసు నీకు రక్ష. పిల్లాపాపలతో నువ్వు చిరకాలం శాంతి సుఖాలతో వర్ధిల్లగలవు'' అంటూ గ్రామదేవత రూపం లీలగా కనిపించి అదృశ్యమైంది.

– ఎ.సి. రూపిణి, ప్రొద్దుటూరు పోస్ట్ & మండలం, కడప జిల్లా.

చందమామ క్విజ్ – 3 (ఏప్రిల్ '06) విజేతలకు అభినందనలు

1. శ్రీమతి పృథ్విసాయి, మిరియాలపాలెం, ఒంగోలు – 523 001 (ఆం.ప్ర)
2. జి. నందినీ నాగజ్యోతి, హానకనహాల్ – 515 741 అనంతపురం జిల్లా (ఆం.ప్ర)
3. బి. నిశిత్, చింతామణి తాలూకా, కోలార్ జిల్లా (కర్నాటక)
4. ఆర్. నవీన్, పటేల్ రోడ్, అనంతపురం – 515 001 (ఆం.ప్ర)
5. తుప్పటి మంజుల, మైదుకూరు – 516 172 కడప జిల్లా (ఆం.ప్ర)

చందమామ క్విజ్–3 సమాధానాలు

1. గట్టయ్య.
2. కుతుబుద్దీన ఐబాక్.
3. విలువ తెలియని వాడు.
4. మహాశాసినుడు.
5. దిగంబరులు ; శ్వేతంబరులు.
6. అంజుమాన (అగ్నిదేవాలయం)
7. స్వరూప శ్రీవాత్సవ.
8. స్విప్నసుందరి కథ.



బద్ధకస్థుడు

సోమశర్మ కలిగినవారింట పుట్టాడు. విద్యాభ్యాసం చేస్తున్నప్పటి నుంచీ, అతడికి కావ్యాలు చదివి, వాటిలోని కథలను ఇతరులకు చెప్పడం ఎంతో ఇష్టం. కావ్యాల్లో చదివినప్పటికంటే, అతడు చెప్పిన తర్వాతే, ఆ కథలెక్కువ బాగున్నాయని మిత్రులు అతడికి మహాకవి అని బిరుదిచ్చి, "నువ్వు కూడా ఓ మహాకావ్యం రాసి మేము గర్వపడేలా చేయాలి," అన్నారు.

"నాకెంతో ఇష్టమైన పాండవుల అజ్ఞాతవాసం కథను కావ్యంగా రాస్తాను. కానీ ఇప్పుడు కాదు. చదువు పూర్తయ్యాక," అన్నాడు సోమశర్మ.

కొన్నాళ్ళకు సోమశర్మ చదువు పూర్తయింది. మిత్రులతణ్ణి కావ్యరచనకు పూనుకోమన్నారు. అతడు వారితో, "నాకు తాళపత్రాల మీద రాసింది చదవడమంటే ఉత్సాహమే. కానీ నేనే ఘంటం చేతపట్టి అక్షరాలు రాయాలంటే మహా బద్ధకం. కాబట్టి నేను కవిత్వం చెబుతూంటే, మీరెవరైనా రాసి పెట్టండి," అన్నాడు.

సోమశర్మ ఇలా అనగానే మిత్రులిద్దరు సరేనని ముందుకొచ్చారు. సోమశర్మ వారితో, "నేను మనసులో ఉత్సాహం పుట్టినప్పుడే తప్ప, ఎప్పుడంటే అప్పుడు కవిత్వం చెప్పలేను. కాబట్టి మీరిద్దరూ మా ఇంటికి మకాం మార్చి, ఎల్లప్పుడూ నాతోనే ఉంటూ, నేను చెప్పినప్పుడల్లా రాస్తూండండి," అన్నాడు.

"అలా మాకు కుదరదు. నువ్వు బద్ధకం విడిచిపెట్టి స్వయంగా రాయడం అలవాటు చేసుకో; లేదూ త్వరగా పెళ్ళి చేసుకో. నీ భార్య ఎల్లప్పుడూ నీతోనే ఉంటుంది కాబట్టి, ఉత్సాహం పుట్టినప్పుడల్లా నువ్వు చెబుతూంటే, ఆమె రాసిస్తుంది," అన్నారు మిత్రులు.

కొన్నాళ్ళకు సోమశర్మకు, సుచల అనే యువతితో పెళ్ళయింది. అతడి మిత్రులామెను కలుసుకుని, "నీ భర్త మహాకవి. అతడి

"వసుంధర"

చేత కావ్యరచన చేయి౦చే బాధ్యత నీదే!'' అన్నారు.

అందు కు ఆమె సరేనంది. కానీ కలవారి కోడలైనందు న పగలంతా ఇంటి బాధ్యత లు ఉండేవి. చీకటి పడ్డాక సోమ శర్మను నిద్రపోయేన ఎక్కువా, కవిత్వంపైతక్కువా ద ష్టి మూడేది. ఐనా అడపాదడపా ఒకటీ అరా పద్యాలు చెప్పగా, అతికష్టం మీ ద ఏడాదిలో ఇరవై పద్యాలు అయ్యా యి.

వాటిని విన్న మి త్రు లు , ''నీ కవిత్వం చాలా గొప్పగా వుంది. బద్ధకాన్ని వదిలి త్వరగా కావ్యాన్ని పూ ర్తి చేయి ,'' అన్నారు.

వారి పొగడ్తలు సోమ శర్మ ఉత్సాహాన్ని పెంచగా కావ్యాన్ని త్వరగా పూ ర్తి చేయా లను కున్నాడు. కానీ అ రోజే మం చలను పురిటికి పుట్టినింటికి తీసుకెళ్ళడానికి అత్తమా మ లొచ్చారు. సోమ శర్మ దిగు లు గా మం చలతో, ''నువ్వా తిరిగొచ్చేదాకా, నా కావ్యాన్నెవరు రాస్తారు?'' అన్నాడు.

అందు కు మం చల నవ్వి, ''తిరిగి వచ్చాక కూడా నాకు పగలూ రాత్రీ చంటిబిడ్డతోనే సరిపోతు ంది. కాబట్టి, బద్ధకం విడిచి మీ కావ్యాన్ని మీ రే రాసు కోండి,'' అన్నది.

ఆమె పుట్టినింటికి వెళ్ళి పండంటి బిడ్డతో తిరిగొచ్చింది. కానీ సోమశర్మ కావ్యం ఇరవై పద్యాల దగ్గరే ఆగిపోయింది. అందుకామె నొచ్చుకున్నా భర్తకు కావ్యం రాసి పెట్టేందు కు తీర్ బడి చేసు కోలేకపోయి ంది.


ఈ సంగతి తెలిసిన మి త్రు లు , సోమ శర్మతో, ''కావాలన్నా అందరూ కవిత్వం చెప్ప లేరు. నువ్వామా టవిని బద్ధకాన్ని విడిచి



పెట్టి కావ్యాన్ని త్వరగా పూ ర్తిచేయి,'' అంటూ మ ందలించారు. ''మీ రు నా మి త్రు లు. నామీ ది అభిమా నం కొద్దీ నా కవిత్వం గొప్పగా ఉన్నదని మీరంటే చాలదు. ఎవరైనా పేరు మోసిన గొప్ప కవి ఆ మా టనేదాకా నాలో ఉత్సాహం పుట్టదు,'' అన్నాడు సోమ శర్మ.

అప్పుడు అతడి మి త్రు లు, రాజసన్మానం పొందిన సారస్వతు డనే కవిని ఆహ్వానించి సోమ శర్మ ఇంటికి తీసు కువచ్చారు. ఆయ న సోమ శర్మ రాసిన పద్యాలు చదివి, ''నీమీా సరస్వతీ ప్రసన్నుడివి. త్వరగా కావ్యం పూ ర్తి చేయి, నీకు రాజసన్మానం జరిపించే పూ చీ నాది,'' అని చెప్పివెళ్ళాడు.

సోమ శర్మ, మి త్రు లతో, ''నాకు సరస్వతీ ప్రసన్నతమాటే, సమ య ం వచ్చినప్పుడు ఆమెయే నా బద్ధకం పోగొట్టి, నా చేత కవిత్వం



రాస్తుంది! అంతవరకూ వేచిమూటాను ,'' అన్నాడు .

ఈలోగా ఆఊరికి చు రు కుడనేయో గి వచ్చి, ఆ ఊరి గు డిలో వు కాం పేట్టాడు . వు నిషీకి బద్ధకవూ , వు ందకొడితనవూ శాపాలంటా డాయ న. వాటిని పొగొట్టి, ఆ స్థానంలో చు రు కు తనం ప్రివేశపేట్టే ఉపాయూ లు ఎన్నో ఆయు నకు తెలుసని ఊళ్ళో బాగా ప్రచారమైంది. సొవు శర్మ వి త్రు లు అతణ్ణి బలవంతం చేసి చు రు కుడి వద్దకు తీసుకువెళ్ళారు.

చు రు కుడు , సొవు శర్మను పెలు విధాల ప్రశ్నించి, బద్ధకం పొయే ందు కు రకరకాల చిట్కాలు చెప్పాడు.

అవన్నీ అంతకు వు ందే ప్రియ త్నించా ననీ, ఒక్కటీ పినిచేయు లేదనీ అయు నకు చెప్పాడు, సొవు శర్మ.

అది విని చు రు కుడు పేదవి విరిచి, ''నాయ నా! ఇంతకాలం నేను గొప్ప యోగి ననీ, నాకసాధ్యవు న్నది లేదనీ గర్వపిడేవాణ్ణి. ఈ రోజు నా గర్వం అణిగింది. నీ బద్ధకం పొగొట్టడం, నావల్లకాదు ,'' అన్నాడు .

సొవు శర్మ వు ందహాసం చేసి అక్కడి ను ంచి బయు లు దేరాడు .

సొవు శర్మ మిత్రులు అతడితో వెళ్ళక చు రు కుడితో, ''స్వావీ ! తవు రింత సు ల భంగా ఓటవు ని ఒప్పుకోవడం ఆశ్చర్యంగా మూది,'' అన్నారు .

చు రు కుడు చిరు నవ్వు నవ్వి, ''నాయ న లారా! తవు బద్ధకానికి బాగా సీగ్న పిడి దాన్ని పొగొట్టు కోవాలను కునే వారికి, నా చిట్కాలు బాగా పినిచేశాయి . సొవు శర్మ తన బద్ధకానికి సీగ్న పిడడు సిరికదా, గర్వపిడు తు న్నాడు . అతడికి కవిత్వం చెప్పడంకంటే బద్ధకస్థుడని పించు కోవడవే ఎక్కువ ఇష్టం. అందు కే నా చిట్కాలు ఒక్కటీ అతడికి పినికిరాలేదు ,'' అన్నాడు .

''కానీ, వూ సొవు శర్మ వు హాకవి. అతడి చేత కావ్యం రాయి ంచాలన్న వూ కోరిక, ఈ జన్మకు తీరదంటారా, స్వావీ ?'' అని అడిగారు సొవు శర్మ వి త్రు లు .

దానికి చురుకుడు, ''నిజమైన కవులు కావ్య రచనకు బద్ధకించరు . సొవు శర్మకు కవిననిపించు కోవాలన్న కోరిక మన్నది కానీ, కావ్యం రాయు గల సిత్తాలేదు . అందు కని బద్ధకం వంక పేట్టి తప్పించు కుంటు న్నాడు . కొందరు గొప్ప కవులు ప్రొత్సహించినా కావ్యం రాయు ని సొవు శర్మ వు హాకవి ఎలా ఔతాడు ?

ఇకవీు దట వీు రతణ్ణి వు హాకవి అనడం వూ ని బద్ధకస్తు డనడవే న్యాయు ం. ఈ రోజే నేను తీర్థయా త్రకు బయు ల్దేరు తు న్నాను . వూ ళ్ళు నాలు గు నెలల్లో వీు ఊరు కు తిరిగి వస్తాను ,'' అన్నాడు .

వు రు కుడు , సావు శర్మను గు రించి అన్న వూ టలు ఊరంతా ప్రచారమైంది. ఆ రోజు ను ంచి అందరూ సావు శర్మను కవి అనడం వూ ని, బద్ధకస్తుడని మాత్రమే చెప్పుకోసాగారు. ఇది విన్న సావు శర్మ అవవూ నంతో కు ంగి పోయా డు . ఎక్కడి వు హాకవి అన్నారు ; ఎక్కడి బద్ధకస్తు డన్న ఈసడింపు!

సావు శర్మలో భావోద్వేగం పెల్లు బికింది. నిజంగానే తాను వు హాకవినన్న గు ర్తింపులావా లన్న పట్టు దల కలిగింది. అతడు స్వయు ంగా ఘంటం పట్టి కొన్నాళ్ళ పాటు రాత్రింబవళ్ళు ఏకాగ్రతతో కృషిచేసి వూ ళ్ళు వూ సాల్లోనే తన కావ్యాన్ని పూ ర్తి చేశాడు . దానికి రాజాదరణ లభించి, అతడికి రాజసన్మానం కూడా జరి గింది. దాంతో అతడికి ప్రజల వు ధ్య వు హాకవి అన్న గు ర్తింపులభించి, బద్ధకస్తు డన్నారు మటుమాయమైంది.

తిరిగి నాలు గు వూ సాల తర్వాత వు రు కుడు , ఆ ఊరు వచ్చాడు . సావు శర్మ వు త్రు లు వు రు కుడి వద్దకు వెళ్ళి అతన్ని గురించి చెప్పి, ''స్వావీు ! తవు చిట్కాలు చేయు లేని పని, వూ సావు శర్మ పట్టు దల చేసింది,'' అన్నారు గర్వంగా.

వు రు కుడు , ''అలాగా!'' అంటూ నవ్వి, ''నాయు నలారా! పట్టు దలతో వు నిషి సాధించ లేనిది యూడదు . పట్టు దల లేకుండా సాధించ గలిగేదీ యూడదు . నా చిట్కాలు వు నిషిలో పట్టు దల పుట్టించడానికే ఉపయోగపడ తాయి . వీు రంతా కృషిలేకుండానే సావు శర్మను వు హాకవిని చేశారు . నేనతడికి వు హా కవి అన్నారు పోగొట్టి, బద్ధకస్తు డన్నారు వీు ద్వారా ప్రచారం చేశాను . దాంతో అతడి ఆత్మాభివూ నం దెబ్బతిని అతడు తీవ్రమైన ఆవేదనకూ, భావోద్వేగానికీ లోనయ్యా డు . పర్యవసానంగా అతనిలోని కవితా ప్రతిభ పెల్లు బికి పట్టు దలతో కావ్యరచనకు పురి కొల్పింది. నా ఉపాయు వే అతడి బద్ధకాన్ని పోగొట్టి అతడి చేత చక్కటి కావ్యం రాయి ంచింది,'' అన్నాడు .



మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (6)

మహాశిల్పి - తొలి విమర్శకులు



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహాశిల్పులలో ఇటలీకి చెందిన మైఖేలేంజిలో (1475-1564) చాలా ముఖ్యుడన్న విషయం తెలియనివారుండరు. రోమ్ నగరంలోని మ్యూజియంలలోనూ, సుప్రసిద్ధ చర్చిల గోడల మీదా, లోపలి కప్పుల మీదా ఆయన చిత్రించిన అత్యద్భుతమైన చిత్రాలు చూసి వేలాది మంది సందర్శకులు ఇప్పటికీ ఆనందిస్తున్నారు. ఆ చిత్రాల ఛాయా చిత్రాలతో చిత్రకళకు సంబంధించిన వందలాది గ్రంథాలు వెలువడ్డాయి. ఒక్క ఇటలీ మాత్రమే కాదు; యూరపుఖండం యావత్తూ మైఖేలేంజిలో గురించి గర్వపడుతున్నది!

మైఖేల్ పసిబిడ్డగా ఉన్నప్పుడు నర్సు అతన్ని సందిట చేర్చుకుని తన భర్త క్వారీలో పగలగొడుతూన్న బండల సమీపంలో నిలబడేది. బండల నుంచి పొరలు పొరలుగా శిలలు ఎగిరిపడడం మైఖేల్ ఆసక్తిగా చూసేవాడు. బండలను పగులగొడుతూన్న కొద్దీ మారే శిలారూపాలలో వింతవింత ఆకారాలు దర్శించేవాడు. బాల్యదశలోనే అతడొకనాడు, ఒక బండలో తనకు నచ్చిన రూపాన్ని చెక్కాడు. ఆ తరవాత గొప్ప శిల్పిగా అతడెలా అభివృద్ధి చెందాడన్నది ఓ పెద్ద కథ. మైఖేలేంజిలో జగత్ప్రసిద్ధుడైన శిల్పి మాత్రమే కాదు; గొప్ప చిత్రకారుడూ - కవీ కూడానూ.

ఆనాటి సమాజం అతని శిల్పాలను మొదట ఏమాత్రం పట్టించుకోలేదు. అతడు పేదవాడు. సమాజం పెద్దల్లో అతనికి ఆప్తులెవరూ లేకపోయారు. అందువల్ల అపూర్వమైన తన సృజనాశక్తినీ, ప్రతిభనూ పెద్దల దృష్టికి తీసుకువెళ్ళగలవారు కరువయ్యారు. అయినప్పటికీ అతడు తన పట్టుదలను వదిలిపెట్టలేదు. అద్భుతమైన శిల్పాలను చెక్కి, కళావిమర్శకులకు చూపేవాడు. కాని, ఒక్కరు కూడా వాటిని మెచ్చుకోలేదు.

రోమ్ నగరం చాలా పురాతనమైనదన్న విషయం మనకు తెలిసినదే. శతాబ్దాలనాటి పురాతన భవనాలెన్నో అక్కడ శిథిలావస్థలో ఉండేవి. రోమ్ నగర

పరిసరాలలోని ఒక ఆలయ ప్రాంగణంలో తవ్వకాలు జరుగుతున్నాయి. కార్మికులు దీక్షగా తవ్వుతున్నారు. ఒకనాడు దాపున నిలబడి ఆ దృశ్యాన్ని తదేకంగా తిలకిస్తున్న మైఖేలేంజిలో ఉన్నట్టుండి, "ఆగండి! ఆగండి! నెమ్మదిగా తవ్వండి! అక్కడో అద్భుతమైన విగ్రహం శిరస్సు కనిపిస్తున్నది! జాగ్రత్త, జాగ్రత్తగా తవ్వండి!" అని కేకవేశాడు.

అదేవిధంగా కార్మికులు నెమ్మదిగా తవ్వి, పైపొట్టును తొలగించి అందమైన మానవ శిల్పాన్ని వెలుపలికి తీశారు. క్షణాలలో ఆ వార్త నగరమంతటా వ్యాపించింది. వందలాది మంది అక్కడికి చేరారు. వారిలో సుప్రసిద్ధ కళావిమర్శకులు, కళారాధకులు, పోషకులు, ప్రాచీన శిల్పాలు సేకరించడం పట్ల అభిలాష కలవారు ఉన్నారు. కొత్తగా బయటపడిన విగ్రహం అందచందాలనూ, దాన్ని చెక్కిన శిల్పి అద్భుత శిల్పకళా నైపుణ్యాన్నీ ఆకాశానికి ఎత్తేశారు. "ఎంత గొప్ప శిల్పకారుడు!" అని కొందరంటే, "అద్భుతమైన కళాఖండం! అలాంటి శిల్పకారుణ్ణి ఈ కాలంలో చూడలేం!" అని మరికొందరన్నారు.

ఆ శిల్పాన్ని సొంతం చేసుకోవడానికి చాలా మంది పోటీ పడ్డారు. ఆఖరికి శాన జార్జియో కార్డినల్ అధికమొత్తం చెల్లించి దాన్ని తన చర్చికి తీసుకువెళ్ళడానికి బయలుదేరబోయాడు. అప్పుడు అక్కడున్న ఒక కళావిమర్శకుడు మైఖేలేంజిలో కేసి చూస్తూ, "యువశిల్పీ, నువ్వూ కూడా ఇలాంటి అద్భుతమైన శిల్పకళాఖండాన్ని సృష్టించాలని కలలు కనాలి!" అన్నాడు. "అప్పుడే, ఇలాంటి గొప్ప కళాఖండాన్ని కాకపోయినా, దీక్షగా కృషి చేస్తే దీనిని పోలిన శిల్పాన్నయినా సృష్టించగలవేమో" అన్నాడు మరొక విమర్శకుడు.


"నిజంగానే కళాఖండాన్ని సృష్టించాలని కలలు కన్నాను. దీక్షతో కృషిచేసి ఈ కళాఖండాన్ని సృష్టించగలిగాను," అన్నాడు మైఖేలేంజిలో.

"నువ్వు చెబుతున్నదేమిటి?" అని ఆశ్చర్యంతో అడిగారు ఇద్దరు విమర్శకులూ ఒక్కసారిగా.

"అవును, నేను చెబుతున్నది అక్షరాలా నిజం!" అంటూ మైఖేలేంజిలో ఆ శిల్పం అడుగున ఉన్న తన సంతకాన్ని వారికి చూపాడు. అంతేకాదు. దాని నమూనాను తన ఇంటి నుంచి తెచ్చి వారి ఎదుట ఉంచాడు. అది పాత శిల్పంలా కనిపించడానికి ఉపయోగించిన రంగుల గురించీ, దానిని రహస్యంగా రాత్రివేళ భూమిలో పాతిపెట్టిన విషయం గురించీ వివరించాడు.

మొదట విస్మయం చెందినప్పటికీ, ఆ తరవాత విమర్శకులు మైఖేలేంజిలో శిల్పకళా నైపుణ్యాన్నీ, ప్రతిభనూ, మేధాసంపత్తినీ, ఏకగ్రీవంగా గుర్తించి అభినందించారు. ఎంతగానో ప్రశంసించారు!

-(ఎం.డి)





దేవసేన కథ

అవంతీ దేశపురాజధానీ నగరంలో, ప్రసిద్ధి చెందిన ఒక విష్ణాలయం ఉండేది. ఆ ఆలయా నికి విష్ణుశర్మ ప్రధాన పూజారి. ఆయన సంగీత, నాట్య శాస్త్రాలను అధ్యయనం చేసి, ఆ కళలలో గొప్ప ప్రవీణుడనిపించుకున్నాడు. రాజాస్థానంలో పలుకుబడి గల ఉద్యోగుల పిల్లలు, ఆయన వద్ద నాట్యం, సంగీతం నేర్చుకునేందుకు వచ్చేవారు.

విష్ణుశర్మకు, చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన దేవసేన ఒక్కతే కుమార్తె. ఆమె యుక్తవయస్కురాలయ్యేసరికి, ఆమె అందచందాల గురించీ, నాట్యగాన కౌశలం గురించీ అందరూ గొప్పగా చెప్పుకోసాగారు. ఆమె నృత్యం చూడడం కోసం సామాన్య ప్రజలూ, మంత్రిప్రముఖులూ ఎగబడివచ్చేవారు.

దేవసేన గురించి విన్న రాజు విక్రమసేనుడు, మారువేషంలో వచ్చి, ఆమె నాట్య విన్యాసాన్నీ, గానమాధుర్యాన్నీ, రూపాన్నీ చూసి ముగ్ధుడై, రాజనర్తకిగా తన కొలువులో అవకాశం కల్పిస్తున్నట్టుగా, దేవసేన తండ్రి విష్ణుశర్మకు వర్తమానం పంపాడు.

అందుకు దేవసేన; కళలకు అంకితమైన తాను, రసికులైన ప్రజలూ, పండితులూ ఎదుట మాత్రమే నృత్యగానాలు ప్రదర్శించగలననీ; రాజనర్తకిగా కొలువులో చేరి, అక్కడి నియమాలకు కట్టుబడి ఉండలేననీ జవాబు పంపింది. ఈ జరిగింది రాజ్యమంతటా క్షణాల మీద గుప్పుమన్నది. రాజంతవాడు వివాహమాడతానన్నా, దేవసేన నిరాకరించిందంటూ కొందరు జరిగిన వాస్తవానికి చిలవలూ పలవలూ అల్లారు.

"ఓహో, దేవసేన నృత్యగానకోవిదురాలు గనక, ఆమె మరొక గొప్ప కళాకారుణ్ణి వివాహమాడాలనుకుంటున్నది," అని ఒక శిల్పి, దేవసేన రూపురేఖల్ని ఒకరాతిలో అద్భుతంగా మలచి, ఆ ప్రతిమనామెకు కానుకగా పంపిస్తూ, తను ఆమెను వివాహమాడదలచినట్టు తెలియబరిచాడు. అలాగే ఒక కవి ఆమెను

యస్.డి.వి. అజీజ్



కావ్యనాయికగా చేసి కావ్యం రాసె, ఒక చిత్రకారు డు, ఆమె సోయగాన్ని ఓ కళాఖండంగా చిత్రించి, తాము ఆమె ను వివాహమా డగోరు తున్నట్టు లేఖలు రాశారు.

ఈ విధంగా మ రికొందరి ను ంచి కానుకలూ, లేఖలూ రావడంతో దేవమున బెంబేలుపడి, తన బాల్యమిత్రురాలైన రాజవైద్యుడి కుమార్తె సు భాషిణిని సలహా అడిగింది.

సు భాషిణి చాలా వివేకవతి. ఆమె, దేవమునను, "న మ్మాబ్రహ్మచారిణిగా మిగిలిపోదలచావా లేక నీకు అన్ని విధాలా నచ్చిన ఎవరినైనా వివాహమా డదలచావా?" అని సూ టిగా ప్రశ్నించింది.

అందు కు దేవమున ఏమా త్రం తడు మకోకుండా, "నా న త్యాగానాలనూ, అందచందాలనూ మె చ్చికాక, నన్ను నన్నుగా ప్రేమి ంచే వ్యక్తిని వివాహమా డదలచాను," అన్నది.

ఆ జవాబు కు సు భాషిణి సంతోషించి, "అలా అయి తే, మా నాన్న చికిత్సకోసం వాడే మూ లికల గు రించి నాకు బాగా తెలు సు. వాటిలో రెండు మూలికలను తెచ్చియి స్తాను. అందు లో ఒకటి, తిన్న తర్వాత వారం రోజుల్లో నీ రూ పం కారు నలు పుగా అయి పోతు ంది. రెండవది విరు గు డు గా తింటే, రెండు వారాల్లో తిరిగి నీ రూ పం య థాస్థితికి వస్తుంది," అని చెప్పి, ఆ మూ లికలను తెచ్చి ఇచ్చింది.


తన రూ పాన్ని కారు నలు పుగా మా ర్చే మూ లికను, ఆ రోజే దేవమున తిన్నది. గంట కాలం గడిచీ గడవకుండానే, ఆమె రూపం నల్లగా మా రిపోయి ంది. ఆ మ ర్నాడు ఆమె తనను పెళ్ళాడగోరిన శిల్పి, కవి, చిత్రకారులకు కబు రు చేసింది. వాళ్ళ పరమా నందభరితు లైపోయి వచ్చి, దేవమున రూ పాన్ని చూ స్తూనే నిశ్చేష్టులైపోయా రు.

"దు రదృష్టవశాత్తూ, నా రూ పం ఇలా మా రింది. మీ లో నన్నీ రూ పంలో పెళ్ళాడగోరుతున్నవారెవరో, ఒక్కరు గు మ్మ ందు కు వేయ ండి!" అన్నది దేవమున.

అంతే! వచ్చిన వాళ్ళ ము ఖాలు చిట్లించుకుని మారుమాట్లాడకుండా వెళ్ళిపోయారు.

బాహ్య సౌందర్యాన్ని చూ సి ము నిషి ఎంతగా భ్రమి ంచిపోతాడో, అను భవ పూ ర్వకంగా చూ సిన దేవమున చిన్నగా నవ్వుకున్నది.

ఆ సమ య ంలో, దేవమున తండ్రి విష్ణుశర్మ వార్ధక్యభారానికితోడు, అనారోగ్యానికి గురై రెండు నెలలుగా మంచంపట్టి వున్నాడు. ఆయ న తన కుమార్తె వికార రూపాన్ని చూసి



భరించలేక కన్నుమూశాడు. దానితో ఏకాకి అయిపోయిన దేవసేన ఎక్కడలేని మానసిక వేదనకు లోనై, ఒకనాటి రాత్రివేళ ఇల్లొదిలి బయల్దేరి, మరొక ఊరి సమీపానగల మామిడి తోపులో ఒక చెట్టు కింద స్పృహ తప్పి పడిపోయింది.

ఆ తర్వాత కొంతసేపటికి స్పృహవచ్చి కళ్ళు తెరిచిన దేవసేన, తానొక పూరిగుడిసెలో నులకమంచం మీద పడుకున్నట్టు తెలుసుకున్నది. ఆమె ఆశ్చర్యపోతూ తల తిప్పి చూసేసరికి, మంచం పక్కన ఒక రైతుయువకుడు, ఆమె కేసీ జాలిగా చూస్తూ నిలబడివున్నాడు.

దేవసేన ఏదో అడగబోయేంతలో రైతు యువకుడు, "నాపేరు ముకుందుడు. నేను ఈ రోజు తెల్లవారు జామున పొలం వెళుతూ, చెట్టుకింద సొమ్మసిల్లి పడివున్న నిన్ను చూసి, నా ఇంటికి తీసుకువచ్చాను. ఏం జరిగింది? నీదేవరు?" అని అడిగాడు.

ఆ ప్రశ్నకు దేవసేన కొద్దిసేపు తటపటా యించి, "నేనో ఒంటరి జీవిని. జీవితం మీద విసుగు చెంది ఎటయినా వెళ్ళిపోదామని బయల్దేరాను. దారిలో స్పృహతప్పాను. నన్ను నీ నివాసానికి చేర్చినందుకు కృతజ్ఞురాలిని," అన్నది.

"మీరు ఒంటరివారంటున్నారు. ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. నాతో పాటు ఇక్కడే ఉండిపోవచ్చుగదా!" అన్నాడు ముకుందుడు.

"నీకెవరూలేరా?" అని అడిగింది దేవసేన.

"ఎవరూ లేరు. తల్లిదండ్రులు వదిలి పోయిన రెండెకరాల పొలం సాగుచేసుకుని, పొద్దుపోగా కాలం గడుపుతున్నాను. మీరు ఇక్కడే ఉండిపోండి. ఒకరికొకరం తోడుగా ఉండవచ్చు," అన్నాడు ముకుందుడు.

కొద్దిసేపు ఆలోచించి, అందుకు సరే నన్నది దేవసేన. ఆ తర్వాత ముకుందుడి వెంట పొలానికి వెళ్ళి, అతడికి పొలం పనుల్లో, తన చేతనైన సాయం చేయసాగింది.

ఈ విధంగా ఒక నెల రోజులు గడిచాయి. దేవసేనకు, ముకుందుడి ప్రవర్తనా, తనపట్ల అతడు చూపిస్తున్న ఆప్యాయతా చాలా సంతోషం కలిగించాయి. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన దేవసేన, పొలంలో పనులు ముగించి ఇంటికి బయల్దేరుతున్న సమయంలో, "ముకుందా! కొద్ది కాలంగా మనం ఒకరికి ఒకరం తోడుగా ఉంటున్నాం. నా గురించి నీవేమనుకుంటున్నావో అడగదలి చాను," అన్నది.

అందుకు ముకుందుడు వెంటనే, "నువ్వు చక్కగా మాట్లాడతావు, మంచితనం, ఎంతో లోకజ్ఞానం ఉన్నదానిలా కనబడతావు" అన్నాడు.

ఆ జవాబుకు దేవమన నవ్వి, "అలా అయితే, నేనెవరైనదీ, నా గత జీవితం ఎలా నడిచిందో నీకు చెప్పదలిచాను," అంటూ, ఆమె ముకుందుడికి తనను గురించి వివరంగా చెప్పింది.

అది విన్న ముకుందుడు అబ్బురపడిపోతూ, "అంత సుఖం అనుభవించిన దానివి, కోరి అందమైన రూపాన్ని వికృతంగా చేసుకుని, నాతోపాటు పొలం పనులు చేస్తున్నావన్నమాట!" అన్నాడు.

"పొలం పనులే కాదు, నీకు భార్యగా జీవించాలనుకుంటున్నాను. ఇప్పుడున్న ఈ కారునలుపు పోయి, ఒకనాటి అందచందాలు తిరిగి వచ్చేందుకు విరుగుడు మూలిక మింగుతాను," అంటూ, దేవమన భుజానికి వేలాడుతున్న సంచీలో చెయ్యి పెట్టబోయింది.

మరుక్షణం ముకుందుడు, ఆమె చేతిని గట్టిగా పట్టుకుని, సంచీలో ఉన్న మూలిక పొట్లాన్ని దూరంగా విసిరివేస్తూ, "దేవమనా! నాక్కావలసింది అందగత్తె కాదు; నీలాంటి సద్గుణాలూ, కలుపుగోలుతనం ఉన్న భార్య!" అన్నాడు.

ముకుందుడన్న ఆ మాటలకు దేవమన కళ్ళు చెమ్మగిల్లాయి.

రెండు వారాల తరవాత ఆ ఊరి రామాలయంలో జరిగిన దేవమన-ముకుందుల వివాహానికి, దేవమనకు మూలికలిచ్చి సాయపడిన సుభాషిణి కూడా వచ్చింది. పెళ్ళిపీటల పైనుంచి లేచిన నూతన వధూవరులను సమీపించి, "ఎలాగైతేనేం, నీ కోరిక నెరవేరింది," అన్నది సుభాషిణి దేవమనను అభినందిస్తూ.

"అమ్మా, సుభాషిణీ! నిజంగానే నేను ఈ రోజు ఎంతో ఆనందంగా ఉన్నాను. నా బాహ్య సౌందర్యాన్ని చూసి ఆకర్షితులై నన్ను వివాహమాడడానికి వచ్చిన సంపన్నులకన్నా, అందవిహీనురాలైనప్పటికీ, నా మనసును చూసి, నన్ను నన్నుగా ప్రేమించిన ఈ మంచి మనిషిని పెళ్ళాడినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈయన పేదరైతే అయినప్పటికీ గొప్ప సంపన్నుడిగా నేను భావిస్తున్నాను," అన్నది దేవమన ఆనందబాష్పాలు రాలుస్తూ.



నీలాంటివాడే!

రామేశం, కామేశం ఇరుగు పొరుగునున్న భూస్వాములు. ఊళ్ళో అంతా రామేశాన్ని చమత్కారానికి మారుపేరని అంటారు. ఆ రామేశాన్ని ఆటపట్టించి, తను అతణ్ణి మించిన చమత్కారి అనిపించుకోవాలని కామేశం మనసు. ఐతే, అందుకు ప్రయత్నించినప్పుడల్లా, భంగపడడమే రివాజయింది.

ఒకఏడాది ఆ ఊరి రామాలయంలో, ఊరి పెద్దలందరూ సమావేశమై, శ్రీరామనవమికి ఏర్పాట్ల గురించి చర్చిస్తున్నారు. రామేశం చేసిన సూచనలన్నింటినీ, భీమేశం అనే పెద్దమనిషి కాదంటున్నాడు. రామేశం సూచనలివ్వడం మానేశాడు.

అక్కడేవున్న కామేశం బాధ నటిస్తూ, ''రామేశం! సూచనలివ్వడం మానేశావేం?'' అన్నాడు.

''అనువుగాని చోట అధికులమనరాదు,'' అన్నాడు రామేశం.

''నీ మాట నెగ్గడం లేదని కోపమొచ్చిందా?'' అన్నాడు కామేశం, ఆయన్ను రెచ్చగొట్టాలని.

''పేదవాడి కోపం పెదవికి చేటు,'' అన్నాడు రామేశం.

''అర్థమైంది. నీకు పెద్దరికం లేదని, సీతారాముల కళ్యాణానిక్కూడా రావా ఏమిటి?'' అన్నాడు కామేశం.

''దేముడి పెళ్ళికి అందరూ పెద్దలే కదా!'' అన్నాడు రామేశం.

''అందరూ పెద్దలే అంటున్నావు! మరి అందరూ అందలమెక్కేవాళ్ళయితే, మోసే వాళ్ళెవరట?'' అంటూ కామేశం, తనూ ఓ సామెత ప్రయోగించి మెప్పుకోసం అందరి వంకా చూశాడు. రామేశం చటుక్కున, ''ఆ, ఎవడో నీలాంటివాడు దొరక్కపోడు!'' అన్నాడు. అక్కడున్న వారంతా ఘొల్లుమన్నారు. కామేశం ముఖం వెలవెలపోయింది.

శ్రీ రామకమల్






పంచకల్యాణి

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో ఒకప్పుడు, బోధిసత్వుడు ఉత్తమ జాతి అశ్వంగా జన్మించాడు. అది రాజుగారి గుర్రాలలోకెల్లా ప్రధానమైనపంచకల్యాణిగా ఎంచబడుతూ ఉండేది. అందు చేత దాని పోషణ, అలంకరణ, ప్రత్యేకించి రాజఠీవి ఉట్టిపడేటట్లు జరుపుతూ వచ్చారు.

రాజుగారి గుర్రాలలో ముఖ్యమైన ఆ పంచకల్యాణికి మూడేళ్ళనాటి ప్రశస్తమైన పాత ధాన్యాలతో ఆహారం తయారు చేసి పెట్టేవారు. దాని ఆహారం మామూలు అన్ని గుర్రాలకు మోస్తరుగా కాక, వేయి మొహరీలు ఖరీదు చేసే ఒక బంగారు పళ్ళెంలో పెట్టేవారు. అది ఉండే శాల గుమగుమలాడుతూ పరిమళించేది. ఆ శాల చుట్టూతా ఆకర్షణీయమైన రంగు రంగుల తెరలు వేలాడుతూ ఉండేవి. పైన బంగారు మెరుపులు చమ్కీ వేసిన అందాల చాందినీ కట్టబడి ఉండేది. నాలుగు గోడలకూ సువాసనలు విరజిమ్మే రకరకాల పుష్పజాతులు అమర్చబడి ఉండేవి. రాత్రింబగళ్ళు ఆ శాల అగరువత్తుల ధూపంతో, సుగంధ ద్రవ్యాల పరిమళాలతో వెలిగిపోతూ ఉండేది.

ఇటువంటి ఉత్తమమైన అశ్వంగల కాశీరాజును చూస్తే ఇరుగు పొరుగు సామంత రాజులెవళ్ళకూ అంతగా ఇష్టం ఉండేది కాదు. అసూయతో అలమటించి పోయేవారు. ఒకప్పుడు ఏడుగురు సామంతరాజులు ఒకటిగా చేరి, కాశీ రాజుకు ఇలా రాయబారం పంపించారు: ''మీ రాజ్యం మాకు అప్పగించినాసరే, లేకుంటే యుద్ధానికి తయారై వచ్చినా సరే,'' అని.

వెంటనే కాశీరాజు తన మంత్రులను సమావేశపరచి, సంగతి సందర్భాలు విప్పి చెప్పాడు. అందుకు మంత్రులు, ''మహారాజా! మీరు యుద్ధరంగానికి స్వయంగా వెళ్ళ పనిలేదు. మనసేనాని వీరవర్మను పంపిస్తే సరి. అతడే జయించుకు వస్తాడు. అటు



వంటి వాడే జయించలేకపోయినట్టయితే, తరవాత సంగతి అటు పైన ఆలోచిద్దాం,'' అని సలహా ఇచ్చారు.

అప్పుడు కాశీరాజు సేనానిని పిలిపించి, ''ఓయీ, వీరవర్మా! మన పైకి ఇప్పుడు ఏడుగురు సామంతులు ఒక్కసారిగా ఎదురు తిరిగి రాబోతున్నారు. ఆ ఏడుగురినీ జయించటం నీవల్ల సమవుతుందా?'' అని అడిగాడు.

''మహా ప్రభూ! ఏలికకు ఎంతో ప్రియమైనటువంటి పంచకల్యాణిని దయచేస్తే రంటే ఈ ఏడుగురు రాజులనే కాదు, దేశమంతటినీ ఒక్క దెబ్బతో జయించుకు రాగలను,'' అని ధీమాగా పలికాడు వీరవర్మ.

అందుకు రాజు సంతోషంతో, పంచ కల్యాణిని తీసుకు వెళ్ళి యుద్ధం జయించుకురమ్మని సేనానిని పంపాడు. రాజు వద్ద సెలవుతీసుకున్న సేనాని, వెంటనే పంచ కల్యాణిని తీసుకొని, యుద్ధానికి బయలు దేరాడు.

వీరవర్మ మెరుపులాగా కోట నుండి ఇవతల పడ్డాడు. ధైర్య సాహసాలతో పోరాడి, మొదటి సామంతుణ్ణి పట్టి, బందీగా తీసుకున్నాడు. మళ్ళీ యుద్ధరంగానికి వచ్చి, రెండవ సామంతునీ, ఆ తరవాత మూడవ సామంతునీ అలాగే వరసగా ఐదుగురు రాజులనూ బందీలుగా చేసుకొన్నాడు.

ఇంతవరకు జయించుకు వచ్చిన వీరవర్మ ఆరవ మకాము చేరుకుని, ఆ రాజుతో తలపడి జయించేటంతలో అతని గుర్రానికి దెబ్బ తగిలి, గాయం నుంచి నెత్తురు ప్రవహించ సాగింది.


వీరవర్మ పించకల్యాణిని ఒక ద్వారం వద్ద కట్టివేసి, వు రొక గ్ర ౖరాన్ని తీసు కొని యు ద్ధానికి వెళదామని ఆలోచించాడు . ఈ ఆలోచనతో, పించకల్యాణికి మన్న జీనూ , కళ్ళెమూ తక్కిన సావు గ్రీ విప్పి వేయ బోయా డు .

అప్పుడు పించకల్యాణి రూ పంలో మన్న బోధిసత్త్వుడు—సనాని చేస్తు న్న పనిని కళ్ళు విప్పి చూశాడు. "అయ్యో, వీరుడా! ఎంత అవూ యు కుడవు! నాకు దెబ్బ తగిలిందనగానే వు రి వొక గు ౖరాన్ని తయా రు చేసు కుందా వు న కుంటు న్నావూ? ఏడువ వు కాపు భేదించి, ఏడవ సావు ంత రాజును పట్టి ఇవ్వడం ఆ గు ౖరానికేవు చేతనవు ంది? అలా నవ్ము, ను వ్వూకొత్త గు ౖరాన్ని తీసు కోవటంతో ఇంత వరకు నేను చేసిన పని అంతా వ్యర్థం అయి పొతు ందే. పైగా, న వ్వూనిష్కారణంగా శత్రు మూ తెలు సు కో. ఇంతవరకూ నేను చేసిన పని

చేతు లలో పిడి చచ్చి పొతావే! దాని ఫలితంగా వు న యు జవూ ని అయి న కాశీరాజు అ తి సు లు వుగా సావు ంతు ల చేతు లలో చిక్కు కొనిపొతాడే! ఏడవ సావు ంతరాజును జయి ం చటం ఒక్క నావల్లనే అవు ందిగాని వు రొక గ్ర ౖరానికి అలవికాదని నీకు తెలియకపోయె కదా!" అని అను కుని ఎంతగానో విచారిం చాడు .

అంతటితో ఊరు కోలేదు . దెబ్బ తగిలి అలా పిడిపొయి మన్న ఆ పించకల్యాణి వీరవర్మను దగ్గరకు పిలిచి, వూ నవ స్వరంలో ఇలా చెప్పింది:

"ఓయూ , శూ రు డా! వీరవర్మా! ఏడవ వు కాపు భేదించి ఏడవ శత్రు రాజును పట్టగల గు ౖరవు నేను తప్పి వు రొకటి లేదని



వ్యర్థం కానీయ కు. ఎటు వంటి పరిస్థిత లలో నైనా ధైర్యం, సాహసం ఉండాలి. ఇందు కు తోడు ఆత్మవిశ్వాసం, గుండెనిబ్బరమూ అవసరమైవుంది. కను క, నా మీ ద పై ర్తి నమ్మకం కలిగి మాడు . దెబ్బ తగిలినంత మా త్రాన నన్ను విడిచి పెట్టకు. గాయ ం తగిలిన నా కాలుకు వెంటనే కట్టుకట్టి బాగు చెయ్యి. మ ళ్ళీ నన్ను పై న్చి, త్వరగా యు ద్ధ రంగానికి బయ లు దేర ,'' అని అనేక విధాల బోధ చేసింది.

త ఃణమే వీరవర్మ తన పంచకల్యాణికి కట్టుకట్టి మ ళ్ళీ తయా ర చేశాడు . దాని పైన ఎక్కి బయల్దేరేసరికి, అది మెరుపు లాగా మెరిసి, శరవేగంతో దూసుకు వెళ్ళి, చూస్తూ మాడగా ఏడవ మ కాం భేదించింది. వీరవర్మ ఏడవ సామ ంత ని కూడా బందీగా పట్టి వేశాడు . వీరవర్మకే యు ద్ధంలో విజయ ం కలిగింది.

బందీలు గా పట్టు బడిన ఏడు గు ర సామ ంత లనూ , సైనికులు కాశీరాజు ఎదు ట పేట్టార .

పంచకల్యాణి రూ పంలో వున్న బోధి సత్వుడూ అక్కడికి వచ్చాడు . వచ్చి, రాజుతో ''ప్రభూ ! ఈ ఏడు గు రూ నీకు సాటి రాజులు . వారిని హింసించటం తగదు . వారిని కించ పరచటం కూడా న్యాయ ం కాదు . నీకు తోచిన ఒక షరతు పెట్టి, వారిని ఆ షరతు కు లోబరచి వదిలేయ టమే సమ ంజసం. రాజా! ఉదారత కలిగిమాడు . ధర్మ బు ద్ధితో న్యాయ ంగా రాజ్యం యే లు కో,'' అని బోధించగా, భటు లు వచ్చి గు ర్రం వంటిపైన వున్న అలంకారాలన్నీ తీసివేశార .

తీస్తూ మాడగానే పంచకల్యాణి రూ పంలో వున్న బోధిసత్వుడు పంచత్వం పొందాడు !

తరవాత కాశీరాజు ఆజ్ఞప్రకారం సమ స్త వైభ వ మర్యాదలతోనూ గు ర్రానికి ఉత్తర క్రియ లు జరిగినై. వీరవర్మకు గొప్ప గౌరవం జరిగింది. ఏడు గు ర సామ ంత లనూ వారి వారి రాజ్యాలకు పంపివేశార . నాటినుండీ కాశీరాజ్యంలో బోధిసత్వుని ఇష్టప్రకారం న్యాయ సమ్మతంగా, ధర్మయు తంగా పరి పాలన సాగు తూ వచ్చింది.





రామాయణం


భరతు ణ్ణి అతని వే నవూ వు వచ్చి తీసి కు పొయ్యా ఢు . శత్రుఘ్నుడు వెంట లేనిదే ఎన్ని భోగాల్మూ తనకు ర్చ చించమాగనక, భరత్రు ఢు శత్రు ఘ్నుణ్ణీ తన వెంట తీసుకుపోయాడు. భరతు డి వే నవూ వు ఇంట వారిద్దరికీ ఏ లోట్మూ లేకుండానే జర్చ గ్ర త్రు న్నది. అర్చు తే, ముసలివాడైన తండ్రిని విడిచి వచ్చావే అన్నది అప్పుడప్పుడ్మూ వారిని బాధించేది.

అయోధ్యలో దశరథ వ్రు హారాజుకూడా తన కొడ్రు కులలో ఇద్దరు దూరమై పోయారే అని చింతించేవాఢ్రు . కాని నిజానికి ఆయ్రు న పించ ప్రాణాల్మూ రావ్రు డే. అతనిలోలేని సిద్ధ ణం లేద్రు . ప్రిజలకు కూడా రావ్రు డంటే ఎంతో అభివూ నం.

''నేన్రు వ్రు సిలివాణ్ణి అర్చు పొర్చు నాన్రు . త్వరలో రావ్రు ణ్ణి రాజున్రు చేసీ అతడ్రు చక్కగా రాజ్యపాలన చేస్తుంటే చూ డాలని నా వు నస్రు ఉబలాట పిఢ్రు త్రు న్నది,'' అన్రు కున్నాఢ్రు దశరథ్రు ఢ్రు .

వ్రు ంత్రు లతో ఆలోచిస్తు వార్రు కూడా ఈ ఆలోచనన్రు ఆవ్రో దించార్రు . ఇంధ్రు కు ప్రిజల్మూ , ఇతర రాజుల్మూ ఏవ్ర ంటారోతెల్రు స్రు కోవలిసీ ఉన్నది. అంధ్రు చేత దశరథ్రు ఢ్రు రాజు లందరికీఆహ్వానాలు పింపాఢ్రు . చాలాధ్మూ రాన ఉన్న కారణంచేత కైకేయి తండ్రి అయిన కేకయ్రు వ్రు హారాజుక్మూ, సెత తండ్రి అర్చు న జనక వ్రు హారాజుకూ ఆహ్వానాలు పింపిక, ఈ శ్రు భవార్త వారికి పిట్టాభిషకం అర్చు న తరవాత తెల్రు పిఙావ్రు న్రు కున్నాఢ్రు .

ఆహ్వానాలు అంది రాజులందర్మూ వచ్చి దశరథ్రు డికొల్రు మకూటంలో ఉచితాసినాలపై కూచ్రు న్నార్రు . నగరంలోని ప్రౌర్రు ల్మూ , పిల్లె



టూ ళ్ళవాళ్ళూ కూడా సభకు వచ్చారు. దశరథుడు వారితో తాను ఎంత శ్రద్ధగా రాజ్యం చేసినదీ వివరించి, ''ఇప్పుడు నేను ముసలివాణ్ణి అయి పోయి విశ్రాంతి కోరుతున్నాను. మీ అందరూ సమ్మతిస్తే నా పెద్ద కొడుకైన రాముణ్ణి రాజుగా అభిషేకించాలని ఉన్నది. రాముడు పరాక్రమశాలి; ఎందులోనూ నాకు తీసిపోడు. అతను మూడు లోకాలూ ఏలదగినవాడు. అతనికి పట్టం గట్టటం రాజ్యానికి గొప్ప మేలు చేయుటమే నని నా నమ్మకం. నా ఆలోచన మీకు నచ్చిన పక్షంలో ఇందుకు సమ్మతించండి. సమ్మతించని పక్షంలో మీకు తోచిన మరొక మేలైన మార్గం చెప్పండి,'' అన్నాడు.

ఈ మాటలు విని సభలో అందరూ పరమానందం చెంది, రాముడి పట్టాభిషేకానికి ఏకగ్రీవంగా ఆమోదించారు. ''మహారాజా, ఆ రామ పట్టాభిషేక మహోత్సవం ఊరేగింపు త్వరగా జరిపించండి,'' అన్నారు.


వెంటనే దశరథుడు అమాయకత్వం నటిస్తూ, 'నేనింకా రామ పట్టాభిషేకం అనీ అనకుండానే మీరంతా సమ్మతిస్తున్నారే? ఏమిటి కారణం? నా పరిపాలన మీకు నచ్చలేదా? నేను ఎంతో న్యాయంగా పరిపాలిస్తున్నా మీరు రాముణ్ణి రాజుగా కోరటానికి కారణమేమిటి? మరేమీ లేదు, తెలుసు కోగోరి అడుగుతున్నాను!'' అన్నాడు.

ఆయన ఆ మాట అనగానే ఆయనకు కావలసినది జరిగింది; సభికులు రాముణ్ణి తెగ పొగడేశారు. సుగుణ సంపన్నుడైన ఆయన్ను రాజుగా చేస్తే ఇక అంతకంటే ఘనమైన సంగతి ఉండబోదన్నారు.

వారి మాటలన్నీ విని దశరథుడు, ''మీరు కూడా నాలాగే భావిస్తున్నందుకు నా కెంతో సంతోషంగా ఉంది,'' అంటూ అప్పుడే తన పురోహితులైన వసిష్ఠ వామదేవాదులను పిలిపించి, ''మహామునులారా, ఈ చైత్రమాసం శుభకార్యాలు చేయదగినది. అందుచేత రామ పట్టాభిషేక యత్నాలు ఇప్పుడే సాగించండి. అందుకు కావలసిన సామగ్రి అంతా తెప్పించండి,'' అని అందరూ వింటూండగా అన్నాడు.

వసిష్ఠుడు అప్పటికప్పుడే పనివాళ్ళతో ఏయే సామగ్రి సిద్ధం చేయాలో చెప్పేశాడు. పట్టాభిషేక మహోత్సవానికి కావలసిన సరంజామా అంతా సిద్ధమైంది.

దశరథుడు రాముణ్ణి తన వద్దకు తీసుకు రమ్మని తన సారథి అయిన సుమంత్రుడితో



చెప్పాడు. సుమంత్రుడు వెళ్ళి రథంలో రాముణ్ణి తెచ్చాడు. దశరథుడు రాముడితో, "నాయనా, నీకు రాజ్యాభిషేకం చేస్తాను. ధర్మాన్ని పాలిస్తూ తగినవిధంగా నీ మహారాజ్యం ఏలుకో," అని చెప్పి అతన్ని పంపించాడు. తరవాత, దూరదేశాల నుంచి వచ్చిన రాజులూ, ప్రజలూ ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు. రాముడి మిత్రులు కొందరు కౌసల్యకు ఈ శుభవార్త చెప్పారు. కౌసల్య ఆనందంతో వారికి బంగారమూ, ఆవులూ, రత్నాలూ బహూకరించింది.

అందరూ వెళ్ళాక దశరథుడు తన మంత్రులతో ఆలోచించి, "రేపే పుష్యమీ నక్షత్రం. పట్టాభిషేకానికి చాలా బాగుంటుంది. అందుచేత రేపు జరుపుదాం," అని నిశ్చయించి, రాముణ్ణి తీసుకురమ్మని సారథి సుమంత్రుణ్ణి పంపాడు.

సారథి వచ్చి తండ్రిగారు రమ్మంటున్నారని చెప్పగానే రాముడు, "నేనిప్పుడే అక్కడి నుంచే వస్తున్నాను. మళ్ళీ ఎందుకు రమ్మన్నారు?" అని అడిగాడు.

"నిజమే. అయినా మహారాజుగారు తమరిని చూడాలన్నారు. వెంటనే తీసుకురమ్మన్నారు," అన్నాడు సారథి.

రాముడు తత్తరపడి సారథి వెంట బయలుదేరాడు. పైవాళ్ళెవరూ లేరు గనక దశరథుడు ఈసారి తన కాళ్ళకు నమస్కరించే రాముణ్ణి లేవనెత్తి, ఆలింగనం చేసుకుని, ఉన్నతాసనంపైకూచోబెట్టి, "నాయనా, రామా! నేను ముసలివాణ్ణి కావటం అలా ఉంచి, నా జన్మనక్షత్రంలో దుష్టగ్రహాలు చేరాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. పీడకలలు వస్తున్నాయి. కనక నా దేహంలో ఊపిరి ఉండగానే పట్టం కట్టుకో. ఇవాళ పుష్యమి. రేపు పునర్వసు. శుభకార్యాలకు చాలా మంచిది. ఈ రాత్రికి నీవూ, నీ భార్యా దర్భలపై పడుకుని ఉపవాసం చెయ్యండి. నీ తమ్ముడు భరతుడు తన మేనమామ ఇంటి నుంచి తిరిగిరాక పూర్వమే ఈ పట్టాభిషేకం ముగించటం మంచిదని నాకు తోచింది. వాడైనా పెద్దలంటే భక్తిగలవాడే; ఈ పట్టాభిషేకానికి ఎదురు చెప్పబోడు. అయినా మానవస్వభావం అతి చంచలమైనది," అని చెప్పాడు.

రాముడు తండ్రి అనుమతితో అక్కడి నుండి బయలుదేరి తన తల్లి అయిన కౌసల్య మందిరానికి వచ్చేసరికి ఆమె మౌనంతో రాజ్యలక్ష్మిని ప్రార్థిస్తూ కనిపించింది. రాముడు రాకపూర్వమే పట్టాభిషేక వార్త తెలిసి సుమిత్రా



లక్ష్మణులు సీతను తమ వెంట కౌసల్య వుందిరానికి తెచ్చారు.

రావు ఢు తల్లికి నవుస్కరించి తన పిట్టాభి షిక వార్త తెలిపి, ''అవ్మా, రేపిటి పిట్టాభిషు కానికి నేనూ, సెతా ఏవేవి అలంకారాలు చేసి కోవాలో అవన్నీ చేయిుంచు,'' అని కోరాఢు.

రావుఢు లక్ష్మణుడితో, ''లక్ష్మణా, నాతో బాటు నీవుకూడా ఈ భూవి నంతా పాలిం తు మగాని. వు నిద్దరవ్మూ ఒకటేగదా. నేన్ర రాజయితే నీవ్ర రాజువే. వు నిద్దరవ్మూ సివుస్తి సిఖాలూ ఒక్కటిగా అను భవింపు దాం,'' అన్నాఢు.

తరవాత అతన్ర తల్లుల అన్ర వుతి పొంది సెతతోసిహా తనమందిరానికివెళ్ళిపోయాడు.

అ రాత్రి రావు డిచేతనూ, సెతచేతనూ ఉపివాసివ్రతం సిక్రవుంగా చేయిుంచటానికి దశరథుడి కోరికపై వసిష్ఠుడు రథమెక్కి రావుఢుండే నగరుకు వెళ్ళి ఆ పని పూర్తిచేసి తిరిగి వచ్చే సివుయ్రంలో వీధులన్నిటా జనం తండోపితండాలుగా కనిపించార్ర. రేపిటి ఉత్సవం తాలూకు ఉత్సాహింలో వార్ర సింతోషిధ్వానాలు చేస్తున్నార్ర. వీధులలో నీళ్ళు చల్లి, పైలదండలు కట్టార్ర. ప్రతి ఇంటిపీుదా జెండా ఎగుర్ర తున్నది. స్త్రీలూ, పిల్లలూ, వ ధ్ధులూ ఇప్పిటిన్ర ంచే పిట్టాభిషు కానికి ఎదుర్ర చూస్తున్నార్ర.

వసిష్ఠుఢు వెళ్ళిపోయాక రాముడు స్నాను చేసి, సెతతోకూడా హోవుం చేసి, హోవుశేషం తిని, నిశ్చలవ్రైస వు నస్సుతో నారాయ్రణాల య్రంలో భగవంతుణ్ణి ధ్యానం చేసి అక్కడే పిడు కుని ఒక ర్యూవ్రుబిహిుని(దపోయి, వందివూగధులవేల్కొలు పిుకు లేచాఢు.

అయ్రన ఉదయం సంధ్యావందనం వ్రుదల్రైనవి పిూర్తిచేసుసిరికి తెల్లవారింది. బ్రాహ్మణులు వచ్చి పిుణ్యాహివాచనం చేశార్ర. వుంగళవాద్యాలతో అయోధ్య యూవత్తూ మారుమోగిపోయింది.

తెల్లవార్రతూనే వుళ్ళీ పౌర్రలు తవు ఇళ్ళన్ర అలంకరించసాగార్ర. ఇళ్ళవుుంధు నీళ్ళు చల్లి వుుగ్గులు వేసి, పిుష్పాలు చిప్మార్ర. సిుగంధ ధూపాలువేశారు. వీధుల వెంబడి జనం గుంపిులు గుంపిులుగా కూడి పిట్టాభిషుకం గురించే వూట్లాడు కుంటున్నార్ర. పిల్లలు ఇళ్ళవుుంధు ఉత్సాహింగా ఆడు కుంటూ, ''ఇవాళ పిట్టాభిషుకం చూడటానికి నేన్ర కూడా వ్రా అవ్మా, నాన్నావెంట పోతాన్ర,'' అని చెప్పుకుంటున్నారు. ఆడేవాళ్ళు ఆనం


దంగా ఆడు తు న్నారు , పాడేవాళ్ళు హాయిగా పాడు తు న్నారు .

కాని ఆ రాత్రే వు రొకరకం నాటకం ఆరంభవు య్యి ంది. కైకేయి వెంట వు ంథర అనే ఒక గూ ని దాసి ఆమెకు అరణంగా వచ్చింది. ఆ వు ంథర ఆ రాత్రి కైకేయి ఉండే మేడ పై అంతస్తుకు వెళ్ళి అక్కడి నుంచి అయోధ్యలో జరిగే సిందడి అంతా చూ సీ ఆశ్చర్య పిడింది. తన పక్కనే తెల్ల పట్టుచీరె గట్టి నిలబడి ఉన్న ఒక దాదితో వు ంథర, ''ఈ ఆర్భాటవు ంతా ఏవి టే? కౌసిల్య ఏదన్నా వ్రతంపిట్టి జనానికి దాన ధర్మాలు చేస్తున్నదా? లేక దశరథు డు ఏదన్నా ఉత్సవం తల పేట్టాడా?'' అన్నది. ఆ దాది పొట్ట చెక్కలయ్యే లాగ నవ్వి, ''తెల్లవారగానే రాజుగారు రావు డికి రాజ్యాభిషేకం చేస్తున్నారు,'' అని చెప్పింది.

గూ ని వు ంథరకు ఈ వార్త కర్ణకఠోర వు య్యి ంది. ఆమె గబగబా మేడ దిగి, కైకేయి పిడు కుని ఉన్న చోటికి వెళ్ళి, ''లే, లే! ఏం పిడు కున్నావు? నీ కొంపి నిలు వునా కూలబోతు న్నది. ఆ రాజుకు నీ వీ ద ఉన్నాబువు వు రెవరి వీ దా లేదని వు హా వు రిశావుఇక వు ర ధ్ధ మాని!'' అన్నది.

''నీ వాలకం చూ స్తు ఏదో జరిగినట్టుందే! అందరూ వు ంగానే ఉన్నారు గద!'' అన్నది కైకేయి .

''రేపిటశరథవు హారాజు రావు డికి రాజ్యాభిషకం చేయు బోతు న్నాడు . ఇంకేం జరగాలి. ఈ మాట వినగానే నా గుండె జారిపోయింది. నీ వు ంచి కోరినదాన్ని గనుక ఈ వూ ట వింటూ నే నీ దగ్గిరికి పరిగెత్తు కొచ్చాను ,'' అన్నది వు ంథర.



"నిజంగానా, మంథరా? ఎంత మంచి వార్త తెచ్చావు!" అంటూ కైకేయి ఆనందంతో వికసించిన ముఖంతో పక్కమీద లేచి కూచుని, మెడలోని విలువైన ఆభరణం ఒకటి తీసి ఇస్తూ, "ఇంకేం కావాలన్నా ఇస్తాను, అడుగు!" అన్నది.

కైకేయి ధోరణి మంథరకేమీ నచ్చలేదు. ఆమె తన యజమానురాలితో, "మూర్ఖురాలా, రాబోయే విపత్తు అర్థం చేసుకోలేకుండా ఉన్నావు. లేకపోతే దుఃఖించటానికి బదులు ఆనందిస్తావా? నీకు బదులు కూడా నేనే ఏడుస్తున్నాను. ఎందుకంటావా? రేపు పట్టాభిషేకం జరగగానే కౌసల్య రాజమాత అవుతుంది. నీవు ఆమెకు పరిచారికవవుతావు. రాముడి అంతఃపుర స్త్రీలకు నీ కోడళ్ళు దాసీలవుతారు. భరతుడూ, అతని సంతతీ రాముడి సేవకులై పోవలసిందే. నాకు బహుమానం ఇస్తానంటివే? నీకేమి ఒరిగిందని బహుమానం ఇస్తావు? రాజ్యాభిషేకం భరతుడికి జరిగినప్పుడు గదా నేను నీ బహుమానాలు పొందవలసింది? భరతుడు మేనమామ గారింట ఉండబట్టే గాని, దశరథుడు నీపై ప్రేమ కొద్దీ అతనికే ఈ పట్టాభిషేకం చేసి ఉండడా? రాముడు రాజయ్యాక భరతుడిక ఇక్కడికి రానవసరంలేదు. అడవికి పోవటం మేలు. ఎందుకంటే రాముడు అతణ్ణి బతకనివ్వడు. నీ భర్త నీ మీద ఎక్కువ ప్రేమగా ఉంటాడన్న అహంకారంతో ఇంత వరకూ నీవు కౌసల్యను చాలా లోకువగా చూశావు. ఇక ఆవిడ నీపై పగ తీర్చుకోకుండా ఊరుకుంటుందా? నీకు నిజంగా సమర్థతే ఉంటే ఈ పట్టం భరతుడికి కట్టించు! భరతుడికి పోటీ అయిన రాముణ్ణి అడవిలోకి తోలించు! ఇంత రాజ్యానికీ భరతుడు రాజవుతాడు, నీవు రాజమాతవై గౌరవం పొందుతావు. రాముడు రాజైతే నీ పతనం తప్పదు. నీ ముఖం చూసేవారుండరు," అని ఎడా పెడా అనేసింది.

ఈ మాటలు కైకేయి తలకెక్కాయి. ఆమె ముఖం జేవురించింది. క్రోధావేశంతో ఆమె మంథరను చూసి, "అమ్మా, నువ్వన్నది జరగాలి. భరతుడు రాజు కావలసిందే, రాముడడవి పాలు కావలసిందే! కాని అది ఎలా సాధ్యపడుతుంది?" అన్నది.





వజ్రదుర్భిణి

ఒక పట్టణంలో శ్రీగుప్తుడు అనే వర్తకుడు ఉండేవాడు. ఒకసారి దూరపుబంధువు ఒకడి ఇంట్లో పెళ్ళి జరుగుతుంటే, శ్రీగుప్తుడు ఆ గ్రామానికి కాలినడకన బయలుదేరాడు.

అతనికి దారిలో రంగన్న అనేవాడు కలిశాడు. రంగన్నది దగ్గరలోనే ఒక గ్రామం. అతను కూరగాయలు పండించి, రోజూ పట్నంలో వాటిని అమ్మి, స్వగ్రామానికి తిరిగి పోతుంటాడు. రంగన్నను శ్రీగుప్తుడు ఎరగకపోయినా, శ్రీగుప్తుణ్ణి రంగన్న ఎరుగును.


వాళ్ళు వెళ్ళే దారికి కొంచెం పెడగా ఒక "దయ్యాల" భవంతి ఉన్నది. ఒకప్పుడది జమీందారుల లోగిలి. అయితే, ఒకసారి వాళ్ళ దాయాదులు కొందరు దుండగుల సహాయంతో అపరాత్రివేళ ఆ ఇంటి మీద పడి, జమీందారుల వంశాన్ని హత్యచేసి, ఇల్లు దోచుకునే ప్రయత్నం చేశారు. జమీందారీ వంశంవాళ్ళు కొందరు ప్రాణాలతో తప్పించుకుని పారిపోయారు గాని, ఇల్లు మాత్రం కొల్లగొట్టబడి కాలక్రమాన శిథిలమయ్యే స్థితికి వచ్చింది. ఆ భవంతి దారికి కొంత పెడగా ఉండడంవల్లనైతేనేం, అందులో దయ్యాలుంటాయన్న భయంవల్ల నైతేనేం, ఎవరూ అటుకేసి వెళ్ళేవాళ్ళుకారు.

రంగన్న శ్రీగుప్తుడితో, "అయ్యా, ఈ పాడుబడిన లోగిలి లోపల ఎలా ఉంటుందో చూడాలని రోజూ అనిపిస్తుంది. కాని ఒంటరిగా అందులోకి పోవటం చూస్తే ఎవరన్నా ఏమనుకుంటారో అని సంకోచిస్తాను. ఇప్పుడు ఇద్దరం ఉన్నాం గనక ఆ ఇల్లు చూసి వద్దామా?" అన్నాడు.

"దయ్యాల భయం అని చెప్పరాదూ?" అన్నాడు శ్రీగుప్తుడు నవ్వుతూ.

"నాకు అలాటి భయాలేవీ లేవులెండి. నేను దయ్యాలను నమ్మను. లోపలికి పోయి చూసివద్దాం, రండి," అన్నాడు రంగన్న.

ఇద్దరూ ఆ పాడు బడిన భవంతిలో ప్రవేశించారు. కొన్ని గోడలు వర్షాలకు చీకి, అక్కడ



క్కడా కూలిపోయాయి. చీకటిగా ఉన్న భాగాలలో గబ్బిలాలు చేరాయి. ఎక్కడ చూసినా బూజు వేళ్ళాడుతున్నది. ఇల్లు భయంకరంగా ఉన్నది. అయినా, వాళ్ళిద్దరూ ఒకరిని చూసి ఒకరు ధైర్యం తెచ్చుకుంటూ లోపలి గదులలోకి వెళ్ళారు.

ఇంతలో సింహద్వారం విరిగి, గోడ ద్వారానికి అడ్డంగా కూలిపోయింది. ఆ భయంకర శబ్దానికి భవంతి అంతా దద్దరిల్లింది.

శ్రీగుప్తుడు వణికిపోతూ, "దయ్యాలు! మనని ఈ ఇంటనే పూడ్చి పెట్టేస్తాయి! నీ మూలానే ఇందులోకి వచ్చి, ప్రాణాల మీదికి తెచ్చుకున్నాం!" అని ఆక్రోశించాడు.

రంగన్న నవ్వి, "దయ్యాలూ కాదు, భూతాలూ కాదు. రాత్రి కురిసిన వానకు గోడలు నాని, కూలిపోయాయి. అవి మన మీద కూలనందుకు సంతోషించండి! మన ప్రాణాల కేమీ భయం లేదు, భయపడకండి," అన్నాడు.

"సరే, మనం బయటికి పోయే మార్గం చూడు," అన్నాడు శ్రీగుప్తుడు.

రంగన్న పడిపోయిన గోడమీదుగా ఎక్కి, బయటికి వచ్చాడు. అతని వెనకనే శ్రీగుప్తుడు కూడా వచ్చాడు.


రంగన్నకు విరిగిన గోడలో ఒక చిన్న చెంబు దొరికింది. దాని మూతికి తాపిడం చేసిన రేకు సగం ఊడింది. రేకు పూర్తిగా లాగేసి, చెంబును బోర్లిస్తే, కొన్ని రాళ్ళు కిందపడ్డాయి. శ్రీగుప్తుడు వాటిని చేతిలోకి తీసుకుని ఆడించి, అవేవో విలువైన రాళ్ళు అని గ్రహించాడు. రంగన్నను మోసగించి, వాటిని తానే సంగ్రహించాలని అతనికి ఆలోచన కలిగింది.

"చూడు, రంగన్నా! ఇలాటి చెంబులు మూత గాని, అడుగు గాని సింహద్వారంలో తాపిడం చేస్తారు. అలా చేస్తే శుభంట! ఇంకా ఉన్నయేమో చూసిరా," అన్నాడు శ్రీగుప్తుడు.

రంగన్న మళ్ళీ పడిపోయిన గోడమీదికి ఎక్కి వెళ్ళి, కొంతసేపటికి ఉత్త చేతులతో వచ్చాడు. ఈలోగా శ్రీగుప్తుడు చెంబులో రాళ్ళు మూటగట్టి, అందులో మామూలు రాళ్ళు వేసి ఉంచాడు.

రంగన్న రాగానే ఆ రాళ్ళను శిథిలాలలోకి విసిరివేసి, "ఇవేవో పించలింగాలు. ఎవడికి కావాలి ఈ బోడి లింగాలు," అని శ్రీగుప్తుడు చెంబును రంగన్నకిచ్చి, ఉంచుకోమన్నాడు.

శ్రీగుప్తుడు విసిరిన రాళ్ళలో ఒకటి రంగన్న కాళ్ళదగ్గిర పడింది. కాని దాని పక్కనే మరొక



రాళ్ళు రంగన్నకు కనిపించింది. అది చెంబు లోది కాదు .

''ఒక బోడిలింగాన్ని జ్ఞాపికార్థం ఉంచు కుంటాను ,'' అంటూ రంగన్న వంగి, ఆ కొత్తరాళ్ళు ని తీసి, చెంబులో వేసుకున్నాడు.

శ్రీగు ప్తుడు చెంబులోని అసిలు రాళ్ళను కాజెయ్యటానికే తనను శిథిలాల వు ధ్యకు పింపాడని రంగన్న గ్రహించాడు . కాని ఆ సింగతి తనకు తెలిసినట్టు అతను పైకి కన బడనివ్వలేదు .

తరవాత ఇద్దరూ ఎవరి దారిన వారు వెళ్ళారు. రంగన్న వు ర్నాత్ర పిట్నంలో కూరలు అవ్ము కుని, శ్రీగు ప్తుణ్ణి చూ డబోయాడు . రంగన్నను చూ డగానే శ్రీగు ప్తుడు కంగారు పిడ్డాడు . రంగన్న అనుమానం రూఢి అయింది.

రంగన్నకు పిట్నంలో పిగటివేషాలు వేసు స్నేహితు డు ఒకడున్నాడు . ఒకప్పుడు అతని కుటుంబంవాళ్ళు బాగా బతికారట. అతని పేరు వసింతరాజు. రంగన్న వసింతరాజుకు జరిగినదంతా చెప్పి, శ్రీగుప్తుడికి తగిన శాస్తి జరగాలన్నాడు . వసింతరాజు అందుకు ఉపాయం ఆలోచించాడు .

అతను ఆ సాయంకాలం ఖరీదైన దుస్తులు వేసుకుని, పెద్దవు నిషిలా శ్రీగు ప్తుడి దు కాణానికి వచ్చాడు . శ్రీగు ప్తుడు శిథిలాలవు ధ్య దొరికిన రాళ్ళను సానపిట్టిస్తున్నాడు . అవి వు డి వజ్రాలు . చాలా ఏళ్ళనాటివి కావటం చేత వు ట్టిపిట్టి రాళ్ళలాగా ఉన్నాయి .

వసింతరాజు శ్రీగు ప్తుడితో, ''అవి వజ్రాలా ఏం? వు న వజ్రాలకు అరేబియా లో వల్ల వూ లిన గిరాకీ! నేను అరేబియా లో వజ్రాలు అవ్మి ల క్షలు గడించాను ,'' అన్నాడు . ''వజ్రాలకు ఎలా విలువ వకడతారు ?'' అని శ్రీగు ప్తుడు అడిగాడు .

''అందు కు వజ్రదు ర్భిణి అనే పిరికరం ఉన్నది. వజ్రాలను ఒక కుండలో వేసి, నీళ్ళు పోసి, ఒక రోజల్లా ఉంచాలి. వీ కు కావాలంటే దాన్ని ఒక రోజుపాటు వీ కిస్తాను ,'' అన్నాడు వసింతరాజు.

శ్రీగు ప్తుడు తనకు దొరికిన రాళ్ళను వసింతరాజుకు చూ పించి, ''వీటి విలువ వ వీ వజ్రదు ర్భిణిలో తెలుస్తుందా?'' అన్నాడు .

వసింతరాజు వాటిని తన చేతిలోకి తీసుకుని, పైకీ, కిందికీ ఆడించి, ''తప్పిక తెలుస్తుంది. ఇవి పాతకాలం నాటి వజ్రాలు . ఇప్పుడిలాటివి దొరకడం లేదు ,'' అన్నాడు .

''వీ వజ్రదు ర్భిణి నాకు అవ్ము తారా?'' అని శ్రీగు ప్తుడు అడిగాడు .

"అసంభవం! ప్రపంచంలో ఇవి నాలుగే ఉన్నాయి. అందులో నాది ఒకటి," అంటూ వసంతరాజు తన వెంట తెచ్చిన పెద్ద పెట్టె నుంచి ఒక చిన్న రంగురంగుల పెట్టె తెరిచి, "వజ్రాలు ఇందులో వెయ్యండి," అన్నాడు.

శ్రీగుప్తుడు వజ్రాలను అందులో వేశాడు. వసంతరాజు చప్పున ఆ పెట్టెను మూసి, పెద్దపెట్టెనుంచి కొంత భస్మం తీసి శ్రీగుప్తుడికి ఇచ్చి, "దీన్ని మీ చేత్తో పెట్టెమీద చల్లండి," అన్నాడు. శ్రీగుప్తుడు అలాగే చేశాడు.

వసంతరాజు పెద్దపెట్టెకు తాళం వేసి, చిన్న పెట్టెను శ్రీగుప్తుడికి ఇస్తూ, "దీన్ని కుండలో పెట్టి నీళ్ళు పొయ్యండి. నేను రేపు ఈ వేళకు వచ్చి, నా పెట్టె తీసుకుంటాను," అంటూ సెలవు తీసుకున్నాడు.

వసంతరాజు తిన్నగా రంగన్న ఇంటికి వెళ్ళి, వజ్రాలను అతనికి ఇచ్చాడు. "ఈ వజ్రాలను అమ్మి, చెరిసగం పంచుకుందామా?" అన్నాడు రంగన్న.

"ఒకప్పుడు ఈ వజ్రాలకోసం రక్తపాతం జరిగింది. ఒక పెద్ద కుటుంబం చెల్లాచెదరై పోయింది," అన్నాడు వసంతరాజు.

"అది నీకెలా తెలుసు?" అన్నాడు రంగన్న ఆశ్చర్యంగా.

"ఈ వజ్రాలు మా తాత సంపాదించి, వంశనాశనం కొనితెచ్చుకున్నాడు," అన్నాడు వసంతరాజు విచారంగా.

"అలా అయితే వీటిని నువ్వే ఉంచుకో," అన్నాడు రంగన్న.

"అదేమిటి, రంగన్నా? నీ మూలంగానే గదా వీటి ఆచూకీ నాకు తెలిసింది. మా వంశం నాశనం అయినాక నాకు వీటిమీద ఏం మోజు ఉంటుంది? నువ్వన్నట్టు వీటిని అమ్మి, డబ్బు చెరిసగం తీసుకుందాం," అన్నాడు వసంతరాజు.

మర్నాడు శ్రీగుప్తుడు నీటినుంచి చిన్న పెట్టెను తీసి చూస్తే, అందులో రాళ్ళు తప్పి ఇంకేమీ లేవు. తనదగ్గిరికి వచ్చిన పెద్దమనిషి తనకు భస్మం ఇచ్చేటప్పుడు తన వజ్రాల పెట్టెను మార్చి ఇంకొకటి ఇచ్చాడని గ్రహించి శ్రీగుప్తుడు గొల్లుమన్నాడు.

శ్రీగుప్తుడు చూస్తుండగానే రంగన్న పట్నంలో పెద్ద లోగిలి కట్టించి, లక్షలమీద వ్యాపారం చేశాడు.



5

చిత్రాలు: గాంధి అయ్య


అజేయుడు గరుడుడు!

వీరబాహును కోయల నుంచి విడిపించిన ఆదిత్యుడు కోయలకు బందీ అయ్యాడు. సైనికులతో తిరిగివచ్చిన వీరబాహు - ఆదిత్యుడు అక్కడి నుంచి తప్పించుకుని రాజధాని చేరడానికి సాయపడ్డాడు. మహారాజు సంగతి తెలిసి గండం గడచినందుకు ఊరట చెందాడు.








ఎవరు మీరు?
సరిహద్దు దాటి ఎలా
రాగలిగారు?
మేము కొండ గుహల సమీపంలో
నివసిస్తూ ఉంటాం. మా నాయకులు మమ్మల్ని
సరిహద్దు ప్రాంతాలకు తీసుకువచ్చారు.
మీ నాయకులు
ఎవరు?


వాళ్ళ పేర్లు మాకు తెలియదు.
వాళ్ళల్లో ఒకరు పూజారిలా ఉంటారు;
మరొకరు యువరాజు. ఇక్కడ పట్టాభిషేకం
చేసుకోనున్న వ్యక్తి యువరాజు కాదని
ఆయన చెబుతున్నాడు.


వాళ్ళను కారాగారానికి
పంపండి. సక్రమంగా ఆహారపానీయాలు
అందివ్వండి. వాళ్ళు తప్పుదారి
పట్టించబడినవాళ్ళు.
అయినా...
ప్రభూ....



యువకులను
తీసుకువెళ్ళారు.
మీరు వాళ్ళను
శిక్షించగలరనే భావించాను.
శిక్షించవలసింది
వాళ్ళ నాయకులను!


అది మీ ఔన్నత్యం!
వాళ్ళు గుణపాఠం
నేర్చుకోగలరనుకుంటాను.
పట్టాభిషేకం
తరవాత వాళ్ళను విడిచి
పెడదాం.



నువ్వు రాజభవనానికి తిరిగి
వెళ్ళాలనుకుంటున్నావు కదా!
అవును, వెంటనే
వెళ్ళాలి!
నేను కూడా,
మహారాజు వద్దకు
తిరిగి వెళ్ళాలి.


అంటే, రవీంద్రదేవుడు చేతులు
కట్టుకుని కూర్చోలేదన్న మాట.
తానే యువరాజుననీ, సింహాసనానికి
వారసుడననీ ప్రగల్భాలు
పలుకుతున్నాడు!
అడుగుల చప్పుడు వినిపించింది.


మహారాజు నుంచి సందేశంతో వచ్చాడు.
మహారాజుగారు తమరిని చూడాలనుకుంటున్నారు.
ఇప్పుడే వస్తున్నానని చెప్పు.


మహాప్రభూ! నన్ను రమ్మని ఆజ్ఞాపించారట!
అవును, ఆదిత్యా! పట్టాభిషేకానికి ముందు నీ పెళ్ళి జరగాలని రాజగురువు సందేశం పంపారు. రేపు తెల్లవారుజామునుంచే దానికి తగిన తతంగాలు ఆరంభమవుతాయి. ఉదయం జరగవలసినవన్నీ నీకు సంబంధించినవే.


మధ్యాహ్నం అరుణ వచ్చి కలుసుకుంటుంది. ఆ తరువాత, ఆమెను నువ్వు ఎల్లుండి పెళ్ళిలోనే చూడవలసి ఉంటుంది.
అర్థమయింది, ప్రభూ!


మరునాడు వేకువజామున ఆదిత్యుడు గరుడుడి విగ్రహం ముందు కళ్ళు మూసుకుని కూర్చున్నాడు. విగ్రహం ముందున్న ఈక మెల్లగా గాలిలోకి లేచి ఆదిత్యుడి శిరస్సు చుట్టూ తిరగడంతో కాంతివలయం ఏర్పడింది.


ఆదిత్యుడు మెల్లగా కళ్ళు తెరిచి చుట్టుపక్కల పరిశీలనగా చూశాడు.
ఏదో అద్భుతశక్తి పొందిన అనుభూతి కలుగుతోంది!


అతడు లేచి మాజీ ప్రధానమంత్రి చిత్రపటం ఎదుట చేతులు జోడించి నిలబడ్డాడు.
గరుడుడు నిన్ను సర్వవేళలా రక్షించగలడు, నాయనా!
నాకు మీ ఆశీస్సులు కావాలి, తండ్రీ!


ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో. నీ చర్యలన్నీ ప్రజాక్షేమధ్యేయంగా ముందుకు సాగాలి. నువ్వు జన్మించిన చంద్రవంశానికి తగిన వారసుడవని నిరూపించుకోవాలి!
మీ ఆజ్ఞను ప్రతిక్షణం గుర్తుంచుకుంటాను, తండ్రీ!


ఎవరక్కడ?

-(ఇంకా వుంది)

విలక్షణమైన ప్రకృతిశోభ

పళని కొండల యువరాణి



కురింజి పుష్పాలు పన్నెండేళ్ళకోసారి పూస్తాయి. 1994లో పూచిన ఈ పుష్పాలు సరిగ్గా పన్నెండేళ్ళ తరవాత ఇప్పుడు పూయడం ప్రారంభించాయి. తమిళనాడు కొడైక్కానల్ నుంచి కేరళ మున్నార్ వరకు విస్తరించివున్న పళని కొండల సానువుల మీద ఇప్పటికే ఈ పుష్పాలు పూచి నీలం రంగు తివాచీ కప్పినట్టు కనులకు విందు చేస్తున్నాయి. ఈ పుష్పాలు పూచే ప్రాంతాన్ని 'కురింజి నాడు' అంటారు. ఈ అద్భుత దృశ్యాన్ని దాపునుంచి చూడాలంటే సుమారు 1,500 మీటర్ల ఎత్తుకు వెళ్ళాలి. కొడైక్కానల్ కొండమీద ఉన్న కురింజనాదర్ ఆలయ ప్రాంగణంలో ఒక కురింజి చెట్టు ఉన్నది. ఈ ఆలయాన్ని తన పేరును లీలావతిగా మార్చుకున్న ఒక ఆంగ్ల వనిత 1936వ సం.లో నిర్మించడం ఇక్కడ చెప్పుకోతగ్గ విశేషం. ఉత్తరోత్తరా ఆమె లేడీ రామనాథన్‌గా పేరు పొందింది.

ఈ నీలం కురింజి చాలా అరుదైన చెట్టు అనడంలో ఎలాంటి సందేహం లేదు. పళని దేవాలయంలో వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని (మురుగన్) పళని కొండల నాథుడిగా చెబుతారు. వళ్ళిని వివాహమాడడానికి మురుగన్, ఈ కురింజి పుష్పాలు వికసించేంతవరకు వేచి ఉన్నాడట! అందుకే అరుదైన ఈ పుష్పాలు 'దేవతల పుష్పాలు'గా పేరు గాంచాయి.

ఈ కురింజి మొక్కల పరిరక్షణకు 'పళని హిల్స్ కమిటీ' తగిన చర్యలు తీసుకుంటున్నది. సందర్శకులు పువ్వులనూ, మొక్కల రెమ్మలనూ తుంచరాదని అక్కడక్కడ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ పుష్పాల అద్భుత దృశ్యాన్ని చూసిన వాళ్ళు 2018లో తప్పక 'కురింజినాడు'కు మళ్ళీ రావాలనే నిర్ణయంతోనే తిరిగివెళతారు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :



నాలుక-కొన్ని విశేషాలు

మనిషికీ, కుక్కకూ మధ్య ఉన్న పోలికఏమిటి? అని అడిగితే కుక్క తోక ఆడిస్తుంది. వదరుబోతు మనిషి నాలుక అడిస్తాడని సరదాగా చెప్పడం కద్దు. మనిషి మాట తీరుకూ, నాలుకకూ దగ్గరి సంబంధం ఉంది. మనిషి మాట తీరును బట్టే అతని గౌరవమర్యాదలు ఉంటాయి. అందుకే నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుందని అంటారు.

మాటకన్నా ముందు తినడానికీ, తినేవాటిని బాగా నమలడానికీ, నమిలినవాటిని మింగడానికీ నాలుక ఉపయోగ పడుతుందని మనకు తెలుసు. మానవ శరీరంలో ఎముక ఆధారంగా లేని ఒకే ఒక కండరం నాలుక. నాలుక అనేక చిన్న కండరాల కలయిక మధ్య గ్రంథులు, కొవ్వు ఉంటాయి. మ్యూకస్ మెంబ్రేన్ కారణంగా నాలుక పైభాగం గరుకుగా కనిపిస్తుంది. నాలుక ఉపరితలంలో లక్షలాది అతిచిన్న బుడిపెలు ఉన్నాయి. వీటిని సూక్ష్మాంకురాలు అంటారు. వీటిలోనే రుచిని తెలిపే స్వాదు ముకుళాలు ఉంటాయి. పదార్థాల రుచిని తెలిపే స్వాదు ముకుళాలు నాలుక అంచులలో ఎక్కువగా ఉంటాయి. వీటివల్లనే చేదు, తీపి, పులుపు, ఉప్పు రుచులను తెలుసుకోగలుగుతున్నాం.

మన పరిసరాలు



చేపల ఘ్రాణశక్తి!


చేపలు తెలివైన ప్రాణులని మనకు తెలుసు. గ్లాస్గో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఇటీవల జరిపిన పరిశోధనల ద్వారా చేపలు కుటుంబాలతో ఉండడానికే ఇష్టపడతాయని తెలియవచ్చింది. ఒక కుటుంబానికి చెందిన చేపలన్నిటికీ ఒక విలక్షణమైన వాసన ఉంటుందనీ, దాని ద్వారానే తమ కుటుంబానికి చెందిన వాటిని గుర్తిస్తాయనీ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. భిన్నమైన వాసన కలిగిన చేప వచ్చిందంటే దాన్ని పరాయి చేపగా పసిగట్టి వెంటనే తరుమగొడతాయి.

ఇలా పరాయి చేపలపట్ల విరోధంతో వాటిని తరుమగొట్టడానికి కారణం వాటిని చేరనిస్తే తాము ఉంటూన్న ప్రాంతం మీద తమ ఆధిపత్యం కోల్పోతామనే భయం కావచ్చని కొందరు పరిశోధకులు భావిస్తున్నారు.

చేపలన్నిటిలోకీ సాల్మన్ చేపలు తమ కుటుంబ సభ్యులను గుర్తుపట్టడంలో చాలా నైపుణ్యం కలిగి ఉన్నాయి. వాటి ముక్కులు వెలుపలగా ఉన్నాయి.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?



సముద్ర సైనికులు

ప్రపంచంలో ఎక్కడ చూ సినా నిరంతరాయ ంగా జీవనపోరాటం సాగు తూ నే ఉంది. అందు కు సము ద్రం కూడా మి నహాయ ంపు కాదు . సము ద్రగర్భంలో ఆయు ధపాణు ల్యౌ సైనికుల్లాంటి ప్రాణు లు న్నాయ ంటే నమ్మశక్యం కాదు . అయి నా ఇది నిజం!

సము ద్ర గర్భంలో వున్న ఒక ప్రత్యేకమైన నత్త జాతిని శాస్త్రవేత్తలు కను గొన్నార . ఈ నత్తల శరీరం పై దా, పాదాల అడు గు నా ఇను ప పొలు సు లు ఉన్నాయి . 40,000 పైచిలు కు ఉన్న నత్త, స్లిగ్ జాతు ల్లో మ రిదేనికీ ఇలాంటిఏర్పాటు లేనందు వల్ల దీన్ని చాలా విల క్షణంగా చెబుతార . మా మూ లు నత్తలకున్న పైమీభి ది పెత్తొడు గు కూడా వీటికి లేమాపాదాల అడు గు న ఉన్న ఈ ఇను ప పొలు సు లే క్రమ ంగా నత్తల పైత్తొడు గు గా మా రి ఉండవచ్చని సము ద్ర జలజీవ శాస్త్రవేత్తలు భావిస్తున్నార .

సము ద్రానికి అడు గు న దాదాపు2.5 కి.మీ . లోతు న ఈ నత్తలు నివసిస్తున్నాయి .

మన దేశం క్విజ్

పవిత్ర స్థలాలు

1. ఉత్తర భారతదేశంలో ప్రవక్త మ హమ్మదు శరీర అవశేషం కలిగిన మ సెదు ఏది? అవశేషం ఏమి టి?





4. మ నదేశంలో ఎలు కల కోసము ని ఒక గు డి ఎక్కడు న్నది?

2. భారతదేశంలోనే అతి ప్రాచీనమైన యూ దు ల ప్రార్థనా మ ందిరం 'సీనగాగ్' కేరళలో ఎక్కడ ఉన్నది? అది ఎప్పుడు నిర్మించబడింది?



3. గు జరాతలోని సింజానలో మొట్టమొదటి అగ్ని దేవాలయ ం నిర్మించబడింది. ఆ ఆలయ ం నిర్మించడానికి పారశీకులకు భూ మి ని మ ంజూర చేసిన హిందు రాజు ఎవర ?

5. కోణార్క సూ ర్య దేవాలయ ంలో సూ ర్యడి రథానికి ఉన్న మొత్తం గు ర్రాలు ఎన్ని?



(సమా ధానాలు 66వ పుటలో)



ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు
ఒక్క
వూ టలోగాని,
చిన్నవాక్యంలోగాని
వ్యాఖ్యలు
రాయ్ గలరా?
రెండు
వ్యాఖ్యలకూ
సింబంధం
ఉండాలి.



KALANIKETAN BALU — MAHANTESH C. MORABAD

వ్యాఖ్యలవు కాంపీటీషిన పొట్టుకార్డ్మ పేన రాసీ ఈ నెల 25వ తేదీలోగా
వూ కు అందేలా పింపాలి. పొటీ ఫిలితాలు ఆగష్టు 2006 సించికలో ప్రిచు రిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహు వూ నం.
ఫొటో వ్యాఖ్యల పొటీ: చందవూ వు, 82, డిఫేన్సఆఫెసిర్స్ కాలనీ,
ఈకాట్టు తాంగల, చెన్నయ్ - 600 097.

అభినందనలు

ఏప్రిల్ నెల పోటీ ఫలితాలు

ఎన. బాలక ష్ణారామా
C/o. ఎం. వి. క ష్ణి, ఇనకవు టాక్స్ ఆఫెం
జయు నగర్, సెడవు రోడ్
గు లబర్గా - 585 105 (కర్నాటక)

ఫొటో వ్యాఖ్యల పొటీ:





మొదటి ఫొటో : వు ద్దపాపిలిద్దరు
వు రిపేంగా జంటగా!
రెండవ ఫొటో : వు ద్ద రు వు ఒక్కతే,
అద్దంలో ఇద్దరిగా!



సమాధానాలు :

1. కాశ్మీరు శ్రీనగర్‌లోని హెజ్రత బాల వు సెదు ; కేశాలు .
2. కొచ్చిన సిపీ పింలోని వు ట్టనచేరి; క్రీ.శ. 1568.
3. జాదీరావు .
4. రాజస్థాన బికానీర్ సిపీ పిం దేశవు ఖలోని కార్నీజీ ఆలయు ం.
5. ఏడు .

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA (Telugu) JUNE 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57
Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08